Reg. No. 757

అభినవసరస్వతి

యనునొక మాసపత్రిక

అష్టావధాని జానపాటి పట్టాభిరామశాస్త్రిచే

ప్రచురింపఁబడుచున్నది.

గుంటూరు.

సంపుటము 14 | 1922 సం॥ అక్టోబరు. | సంచిక 7

విషయములు.

౧ ఆదిమాంధ్రుల గోరక్షణసభ - పత్రికాధిపతి

౨ కాలస్వభావము - బులుసు దుర్గాప్రసాదరావుగారు

3 భారతీయప్రబోధము - పిశుపాటి చిదంబరశాస్త్రిగారు

౪ దివాకరశాస్త్రమయము - చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు

౫ నాగరఖండము - పత్రికాధిపతి

చందానిర్ణయము సంవత్సరమునకు.

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0

పోషకులకు రు 10 0 0 చందాదారులకు 3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Guntur, by the Editor Ashtavadhani
Janapati Pattabhirama Sastry.

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు.

2 రాజా-బెల్లపురవల వెంకటరాఘవేంద్రరావు బహద్దూర్, జాగీరుదారుగారు, నవాబుపేట.

3 వాకరాజు పరాంకుశరావు దేశముఖుగారు, యాడవరం.

ఈనెల సొమ్ము చెల్లించిన చందాదారులు

౧ ఎల్లేపెద్ది సాంబశివశాస్త్రిగారు. ప్లీడరు. గుంటూరు

౨ ఎడవెల్లి విశ్వనాథంగారు. ప్లీడరు గుమాస్తా. గుంటూరు

3 గుండు సూర్యానంతనరహరిరావుగారు. ప్లీడరు. గుంటూరు

౪ చారబుడ్డి రత్నారెడ్డిగారు. న్యాలపోగుల

౫ కాచరాజు రామచంద్రరావుదేశపాండ్యాగారు. సింగరాజుపల్లె

౬ మొసలి రాజిరెడ్డిగారు. కొమ్మేపల్లి

౭ వుప్పి రామయ్యగారు. పేరికెలపూడి

౮ మైలవరం కృష్ణమూర్తిగారు. కంట్రాక్టరు వేలూరు

౯ వూటుకూరి కో॥ వెంకటేశ్వర్లుగారు చీరాల.

౧౦ కంచిరాజు శంభయ్యగారు. కరణం. మల్లారెడ్డిగూడెం.

౧౧ రాళ్ళభండి రాజయ్యగారు. విలేజిమున్సిఫ్. చింతిరాల

౧౨ బేలూరి రామన్నగారు, సదాశివన్నపేట.

అభినవసరస్వతి

సంపుటము ౧౮ { గుంటూరు, దుందుభి సం॥ ఆశ్వయుజమాసము. } సంచిక ౭.

ప్రథమగోరక్షణసభ.

భరతఖండవాసులగు హిందువులెల్లరు గోవులయందు భక్తిగలిగి యుండుటయు గోహింసకు చింతిల్లుటయు సనాతనధర్మమైయున్నది. తండ్రివలె వ్యవసాయముచేసి ధాన్యోత్పత్తిచే ఆహారమునొనగూర్చుటకును తల్లివలె క్షీరములనొసగి ఆకలిదప్పులదీర్చుటకును సేవకునివలె బండ్లు లాగి మార్గాయాసమునుదీర్చియు వైద్యునివలె మూత్ర గోరోచనములచే రోగనివారణచేసియు దరిద్రులకు దాతవలె పాలనమ్మి యెడ్లనమ్మి బండ్లుదోలి బ్రతుకుజీవనోపాధుల నొసగియు మానవుల ప్రాణములను రక్షించుచున్నవి. గో భూసుర పతివ్రతలయందు సర్వవ్యాపకుడగు శ్రీమన్నారాయణుం డంతర్యామియై వర్తింపుచు మానవసంరక్షణ మొనరించుచుండును గనుక గోహింస మహాపాతకమును భగవద్విరోధము నని శ్రీ మహాభాగవతము చాటుచున్నది. భారతదేశమం దనేక చోట్ల గోరక్షణశాలలు స్థాపించబడుచున్నవి. బొంబాయి అమృతసర్ మ్యునిసిపాలిటీలవారు గోమాంసవిక్రయమును రద్దుపరచియున్నారు. అగ్రజాతులు మిన్నకున్నను గో మాంసభక్షకులని నిందారోపితులగు ఆదిమాంధ్రులే ఇమ్మహాకార్యమునకు బూనుచున్నారు. అస్పృశ్యత సహాకారము నిరాకరణము జస్టిస్ రాజకీయకక్షులలో కొంత అభిప్రాయభేద మున్నను గోరక్షణ (అహింస) విషయముమాత్రము యేసమస్యలోను చేరనిదగుటచే యేకక్షులో చేరిన హిందువునకుగాని అట్టి అభిప్రాయభేద ముండ నేరదు.

అహింస భూతదయాది సద్గుణముల కాటపట్టైన గోరక్షణభారమును అగ్రజాతులుబూని మమ్ములనామార్గమునబెట్టుట విధ్యుక్తధర్మమైయున్నది. గోవులయందు హిందువులు భక్తిగలిగియుండుటయు అట్టి గోవులనే మహమ్మదీయక్రైస్తవులు చంపి మాంసముతినుటయు అందరికి తెలిసినవిషయమే అయితే అపవిత్రులు అవినీతులని దూషించి దూరముచేయుటచే మున్ను గోహింస పాపకారణమని భయపడుచు సజీవులైనగోవులను చంపక చచ్చినగోవులమాంసముమాత్రము తినుచుండిన మాలలు మతాంతరులై గోమాంసభక్షణము మామతధర్మమని చెప్పుచు గోవులచంపుటకు గడంగి యేగొంకును జంకును లేకుండ గోమాంసభక్షణము చేయుచుండుటచే గోవధ నాటినాటికి కోట్లకొలంది వృద్ధిజెందుచున్నది. పవిత్రవంతమగు అహింసావ్రతము నవలంబించి భూతదయాధురనిఖండాంతరములయందుఖ్యాతిగొన్న భారతీయులుహిందువులు (అందు అగ్రజాతులవారు) పంచముల యంటరానితనమును తొలగించి వేదబాహ్యులగు మతాంతరుల బారినుండి తప్పించిరేని గోహింసకు నిజమగు దుఃఖమును పశ్చాత్తాపమును వెల్లడించినవారు గోహింసాప్రవాహమున కడ్డుపడినవారు నగుదురు. గనుక గోరక్షణ హిందూమతసంరక్షణ యగుచున్నది. గోరక్షణశరణాలయము గోభూమి గోవిశ్రాంతి శాలలు స్థాపించుటకును బలహీనములైనట్టియు రోగపీడితములగునట్టియు ఆహారములేక కృశింపుచున్నట్టియు కటికీలబారినుండి తప్పింపబడినగోవుల పోషణార్థమై కొంత ద్రవ్యోపపత్తి అత్యవసరమైయున్నది.గనుక ఉద్యోగులు రైతులు వర్తకులు శ్రీమంతులు జమీందారాగులు రాష్ట్ర మండల జిల్లా తాలూకా గ్రామసంఘములు పరపతి స్థానిక పురపాలక సంఘములు హిందువుడగు ప్రతిఆంధ్రుడును ద్రవ్యసహాయము నొసగియు ప్రతినిధుల నంపియు సభ జయప్రదమొనరింప వేచున్నాము.

చిత్తగించవలయును.

సేవాశ్రమము
గుడివాడ.ది 5-8-22

సుందరి వెంకయ్య
కుండ జోగయ్య

ఇయ్యది సంపుటమునఁ బూర్వమే వీ రొక లేఖగూడ మా కార్యాలయమునకు వ్రాసికొనియుండిరి. అయ్యదియు నిందు ముందు ప్రచురించి యటుతరువాత మదభిప్రాయము వ్యక్తీకరింపఁ బడియెడిని.

సేవాశ్రమము,
గుడివాడ.
ది 7-6-22.

మ. రా. రా. శ్రీ

అభినవసరస్వతి పత్రికాధిపతి గారికి,

ఆర్యోత్తమా! నమస్కారములు.

గుడివాడ సేవాశ్రమవాసులు ఆదిమాంధ్రులు (పంచములు) వ్రాసికొనే విన్నపములు.

అయ్యా,

యీదిగువ సంతకములుచేసినట్టి ఆదిమాంధ్రులమైన మేము మా స్వస్థలమును వృత్తులను వదలి యిక్కడ గుడివాడలో శ్రీ గూడూరి రామచంద్రరావుపంతులుగారివలన స్థాపింపబడిన సేవాశ్రమవాసస్థులమై యీచుట్టుప్రక్కల పల్లెలయందు శ్రీపరమేశ్వరకృపవలన మాదీన సంఘమునకును తన్మూలమున శ్రీ భారతమాతకును సేవసమర్పింప ప్రయత్నించుచున్నాము. శ్రీ దేశీయమహాజనసభవారును శ్రీ గూడూరి రామచంద్రరావుపంతులుగారున్ను చేయు సహాయముతప్ప యితరఉపపత్తి యింతవర కేమియులేదు. మేమిక్కడపొందు సాధన యుండ లోకజ్ఞానమునకు పత్రికాపఠనము ప్రాముఖ్యమని మేము వేరుగ మనవిచేయ నక్కర లేదు. నిమ్నజాతుల అభ్యుదయమునుగోరు మహోత్కృష్ట దేశాభిమానులగు తమ సానుభూతియు సహాయము యీవిషయమున అనివార్యముగనుక తమపత్రికను మాఆశ్రమమునకు ఉచితముగ నొసగియు మా సంఘాభ్యుదయమునకు సంబంధించు వార్తలు

వ్యాసములు ప్రచురించియు నిమ్నజాతిఅభ్యుదయమునకు తోడ్పడ ప్రార్థించుచున్నాము. శ్రీ ఆంధ్రపత్రికాధిపతివారు శ్రీయుత కాశీనాధుని నాగేశ్వరరావుగారు యిదివరకే తమదైన ఆంధ్రపత్రికను మాకు ఉచితముగ పంపుచున్నందులకు వారి కత్యంతకృతజ్ఞులము.

ఇట్లు విన్నవించువిధేయులు.

సేవాశ్రమము,
గుడివాడ.
ది 7-6-22

1 కుసుమ వెంకట్రామయ్య.
2 కుసుమ ధర్మన్న.
2 శెట్టిబత్తుల వీరన్న.
4 రాయుడు గంగయ్య.
5 కె. నారాయణదాసు.
6 కె. జోగయ్య.
7 కె. నాగూరు.
8 కసుపర్తి గంగయ్య.
9 సూద్రి వెంకయ్య.

ఈ పంచమసోదరులు పండితంమన్యుల ప్రబోధముచే నాదిమాంధ్రిమన్యులగుచు సంత్యాజకర్మంబు లిప్పుడిప్పుడు విడువఁజూచుచున్నను మొదటినుండియు నిజకులోచితకర్మములయం దపరిమత్తులై శాంతచిత్తతతోనే వర్తించుచున్నవారు.

చం॥ తమ తమ వర్ణధర్మములఁ దప్పక పూర్వికు లాచరించి ర
 శ్రమమునఁ, బ్రిస్తుతంబునను సర్వమునుం దలకిందులయ్యె, న
 క్రిమము ప్రవృద్ధమయ్యె, నిటు కాలము సర్వము మాఱిపోవ సే
 మము కడు దూరమైచనియె మంచిపథంబున నుండువారికిన్,

(స్వర్ణకారవ్యవహారము)

అనువద్యము నుడువుచాడ్పున సర్వముం దలకిందగుసమయమున నొక్క దీనికై విచారింప ననవసరము. కాని వీరియుద్యమముమాత్రము శ్లాఘ్యతమము. పవిత్రతమములగు గోవుల సేవవలన వీరిహృదయములు

పవిత్రములగుననుటకు సందియము లేదు. జన్మాంతరమందుత్కృష్టజనన సంభవులుగూడ నయ్యెదరు. ఈమాసపత్రికయందే స్థలాంతరస్థ నాగరఖండములోని ౧౮౯ వ పద్యము మొదలుకొని ౧౯౪ వ పద్యమువఱకు గల చాండాలీచరిత్ర మిందులకుఁ దార్కాణము. కావున వీరొనర్చెడి యీసత్కార్యమునకు సకలజనులును సహాయమొనరించుట సర్వశ్రేయోదాయకము. "అగ్రిజాతులు మిన్నకున్నను గోమాంసభక్షకులని నిందారోపితులగు ఆదిమాంధ్రులే ఇమ్మహాకార్యమును బూనుచున్నా"రని మీ గోరక్షణసభవారు వ్రాసికొనియున్నవారు. తమరుపూనినది మహోత్కృష్టకార్యమని మాయభిప్రాయము తెలిపియేయున్నవారము. ఇట్టితరులే యిది ఘనకార్యమని యనవలయునుగాని తమచేయుపనిని దామే భూషించుకొనఁగూడదు. అందును కేవలాత్మస్తుతియేకాక పరనిందకూడ స్ఫురించుచున్నది. "అగ్రిజాతులు మిన్నకున్నను" ననియనుటలో నగ్రిజాతులుగూడఁ జేయఁబూనని ఘనకార్యము మేము చేయుచుంటిమని కదా స్ఫురించెడిని. అక్కడక్కడ నగ్రిజాతులవారును నీపని నిర్వహించుచునే యున్నవారు.

ప్రియాగ చంద్రమౌళిగారు గుంటూరుపురంబున గోరక్షణకార్యము తలపెట్టి విశ్రాంతికై నూజవీటిజమీందారుల స్థలమునకుఁబ్రయత్నించుచుఁగూడనున్నవారు. ఇట్టే యచ్చటచ్చటఁ బెక్కండ్రుండియుండిరి. "పవిత్రవంతమగు అహింసావ్రతమునవలంబించి భూతదయాళురని ఖండాంతరములయందు ఖ్యాతిగొన్న భారతీయులు హిందువులు (అందు అగ్రిజాతులవారు) పంచముల యంటరానితనమును తొలగించి వేదబాహ్యులగు మతాంతరులబారినుండి తప్పించిరేని గోహింసకు నిజమగుదుఃఖమును పశ్చాత్తాపమును వెల్లడించినవారు గోహింసాప్రవాహమున కడ్డుపడినవారు నగుదు"రను పంక్తులు తీసివేసినచో నీపత్రిక నిరాక్షేపణీయమగుచుండెడిది. "మేమాదిమాంధ్రులము, అగ్రిజాతులుగూడ బూనని

పని మేము వ్రాసితిమి,, యనువానితోఁగూడఁ గలిపికొని యీవిషయత్రయమే యిందు విమర్శనీయము. ఆదిమాంధ్రులనుగూర్చి యంతిమాంధ్రులగు పండితంమన్యులనే యడుగవలెఁగాని వీరినడిగిన లాభము లేదు. అంటరానితనమును నాఁటివంటిదే. కాని "వేదబాహ్యులగు మతాంతరులనుండి,, యని వేదబాహ్యాత్వాగులు క్రైస్తవాదిమతస్థులమట్టుకే యంటగట్టి సంతోషించుచున్నను హైందవులమని చెప్పుకొనుచుఁ దత్సహజసిద్ధమగు సనాతనధర్మమందుఁ దత్పరులైనపోల్కి భాగవతపురాణప్రమాణప్రదర్శనపురస్సరంబుగా గోసేవకుఁ గడంగుటవలన నీపంచమసోదరులు కామకారులుగాక ధర్మశాస్త్రమునకు బద్ధులైయుండెడివారుగానే కనఁబడుచున్నవారు. కనుక ధర్మశాస్త్రములే నిర్ణయించియున్నయంటరానితనమునకుఁ గంటగించుకొనుట తగనిపని యని వేఱ బోధింప నవసరముండదు. తమరుచూపిన భాగవతోక్తియే గోభూసురపతివ్రతలయందు సర్వవ్యాపకుఁడగు శ్రీమన్నారాయణుఁ డంతర్యామియై వర్తింపుచు మానవసంరక్షణ మొనరించుచుండు,, నని యున్నదికావున గోసేవతోపాటు భూసురసేవయు విధివిహితమయని వీర లొప్పుకొని తీరవలయును. ఆభాగవతమే "సంకరజాతులైన రజక చర్మకారక నట బురుడ కైవర్తక మేద భిల్లురగు నంత్యజాతు లేడ్వురకును జండాల పుల్కస మాతంగజాతులకును నాయాకులాగతంబులైన వృత్తులఁ జౌర్యహింసాదులువర్జించి చరింపవలయు,,నని చెప్పుచున్నయది.

ఇచ్చటఁ దత్తత్కులాగతంబులైన వృత్తులనిమాత్రమే వదలఁబడియున్నందున నేకులంబున కేది వృత్తియని యితరధర్మశాస్త్రములు చెప్పుచున్నవో యావృత్తులనే యవలంబింపవలసియున్నయది. ధర్మజిజ్ఞాసువులకుఁ బ్రమాణములైన శ్రుతిస్మృతిపురాణాదులలో నేకదేశస్థము గ్రాహ్యమై యవశిష్ట మగ్రాహ్యము కాఁగూడదు. అందుఁ జండాలుర వృత్తు లిట్టులున్నయవి.

ఇట్టి ధర్మశాస్త్రముల నుల్లంఘించి పంచముల యంటరానితనమును బ్రాహ్మణు లెట్లుతొలఁగింపవలెనో తెలియరాకున్నయది. అంటరానితన మందునంతవఱకు నాగమబాహ్యులగు నన్యమతస్థులవలని యలజడి యనివార్యమని యనుకొనుట యత్యంతప్రమాదము. సకలజనులును స్వమతమునఁ జేరవలయునన్నకోరిక సర్వమతస్థులకును నుండియుండును గావున నన్యమతస్థు లంత్యజులనేకా దన్యులనేకా దాహ్వానింతురు. కాని యందుల కంగీకరింపనివారి నవ్వారు చేయునదియేమియు లేదు. బలాత్కారముగా స్వమతమునకు లాగుకొనుటకు వర్తమాన రాజ్య మాంగ్లేయులది కాని యవనులది కాదు. క్రైస్తవమతబోధకులొక్క యంటరానివారినే కాక యాత్మమతమున కందఱిని నాకర్షింపఁ జూచుచున్నవారు. బుద్ధిభ్రంశముచేఁ బోవునవారు పోవుచున్నారు. లేనివారు లేదు. అట్లుగావున సకారణముగను సశాస్త్రీయముగను నగ్రజాతు లంటరానితనమును దొలఁగింపఁజాలరు. పంచమసోదరులారా! మీరుచేయుపని యుత్తమమైనదని ముమ్మాటికిం జెప్పుచున్నవాఁడను. నేనొక నిమ్నజాతుల యభ్యుదయమునే కోరువాఁడనుగాను. ప్రపంచమంతయు బ్రహ్మమయమని భావనచేయువాఁడను. కాఁబట్టి సర్వజగదభ్యుదయమును గోరువాఁడనే. శ్రుతి స్మృతిపురాణాదులు ప్రమాణముగాఁగొను పూర్వాచారపరాయణు లందఱిమతము నిదియ. కనుకనే పురాణాదిపఠనానంతరమున సనాతనధర్మానుయాయు లందఱును

శ్లో॥ స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయేన మార్గేణ మహీం మహీశాః,
గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యం,
లోకాస్సమస్తా స్సుఖినో భవంతు,
కాలేవర్షతు పర్జన్యః, పృథివీ సస్యశాలినీ
దేశోయం క్షోభరహితో, బ్రాహ్మణాస్సంతు నిర్భయాః,

శ్లో॥ చండాల శ్వపచానాంతు బహిర్గ్రామాత్ప్రతిశ్రయః,
అపపాత్రాశ్చ కర్తవ్యా, ధనమేషాం శ్వగర్దభం, ౫౧
వాసాంసి మృతచేలాని, భిన్నభాండేషు భోజనం,
కార్ష్ణాయస మలంకారః పరివ్రజ్యాచ నిత్యశః, ౫౨
నతైస్సమయ మన్విచ్ఛేత్పురుషో ధర్మమాచరన్,
వ్యవహారో మిథస్తేషాం వివాహా స్సదృశైస్సహ, ౫౩
అన్నమేషాం పరాధీనం దేయంస్యా ద్భిన్నభాజనే,
రాత్రౌ నవిచరేయుస్తే గ్రామేషు నగరేషుచ, ౫౪
దివా చరేయుః కార్యార్థం చిహ్నితా రాజశాసనైః,
అబాంధవం శవంచైవ నిర్హరేయురితి స్థితిః, ౫౫
వధ్యాంశ్చ హన్యు స్సతతం యథాశాస్త్రం నృపాజ్ఞయా,
వధ్యవాసాంసి గృహ్ణీయు శ్శయ్యా శ్చాభరణానిచ, ౫౬

మనుస్మృతి దశమాధ్యాయము.

చండాలశ్వపాకుల నివాసము గ్రామమునకు వెలుపల. వీరికిఁ బాత్రలు పనికిరావు. ఏ లోహాదిపాత్రలయందు వీరు భుజింతురో యవి కరఁగి మరల సంస్కరింపఁబడియు నుపయోగింపవు. వీరి యైశ్వర్యము కుక్కలు గాడిదలు. వీరికి ధార్యములు మృతచేలములు. పగిలిపోయిన పాత్రలలో (బొచ్చెలలో) భోజనము. ఇనుపసొమ్ము లలంకారములు. ఎల్లప్పుడుఁ దిరుగుచుండునది. ధర్మానుష్ఠానకాలమున వీరిని జూడఁగూడదు. వివాహాదివ్యవహారము వీరిలోవీరే చేసికొనునది. బ్రాహ్మణులు వీరి కన్నము శూద్రాదులచేఁ బెట్టింపవలెఁగాని తమచేతులమీఁదుగాఁ బెట్టఁగూడదు. గ్రామాదులయందు రాత్రులు సంచరింపఁదగరు. రాజశాసనములచేఁ జిహ్నితులై పగలు తిరుగవచ్చును. దిక్కులేనిపీనుఁగులఁ దీసి పాఱవేయవలెను. వధ్యుల వధించి వారి వస్త్రాభరణాదులఁ గొనునది. ఇత్యాదికము లనేకము.

అపుత్రాః పుత్రిణస్సంతు, పుత్రిణస్సంతు పౌత్రిణః,
అధనా స్సధనాస్సంతు, జీవంతు శరదాంశతం,

ప్రజలకు మంగళమగుఁగాక. రాజులు న్యాయమార్గమునభూమిఁ బాలింతురుగాక. ఎల్లప్పుడును గోవులకును బ్రాహ్మణులకును శుభమగుఁగాక. లోకులందఱును సుఖులైయుందురుగాక. మేఘుఁడు సకాలమున వర్షించుఁగాక. భూమిసస్యసంపూర్ణమైయుండుఁగాక. దేశముక్షోభరహితమైయుండుఁగాక. బ్రాహ్మణులు భయరహితులైవర్తింతురుగాక. అపుత్రకులు పుత్రవంతులయి యపుడు బుత్రవంతులు మనుమలఁగాంచియు నధనులు సధనులయియు నూఱేండ్లు మనుదురుగాక) యని స్వస్తి చెప్పుచుందురు. సనాతనమతపద్ధతిని శాస్త్రవిధికిఁ గట్టుపడియుండవలెఁగాని స్వేచ్ఛమై వర్తించుటకు వీలులేదు. కావున శాస్త్రోక్తిగము కానంతవఱకు యుష్మత్సాఘాభ్యుదయమునకు సంబాధించు వార్తలుగాని వ్యాసములుగాని ప్రచురించుట కభ్యంతరములేదు. గ్రంథభాండాగారములును సమాజములును మున్నగునవి వేనవేలు బయలుదేరినవి. పత్రికను వీనికన్నింటికి నుచితముగాఁబంపుట మనుబోటిబీదలకు సాధ్యమగునది కాదు. ఈవిషయమైన మదభిప్రాయ మిదివఱకే వెల్లడించియుంటిని. ఆప్రకారము సగము చందాకు బత్రికఁ బంపుటకు వెనుదీయను. ఆంధ్రపత్రికాధిపతులైనను నాత్మీయపత్రిక నందఱికి నుచితముగాఁ బంపుటలేదు. అట్లుమేమును నని వార్యసంబంధముగల కొందఱ కుచితముగాఁ బంపుచున్నవారము కాని సర్వత్రి యట్లువ్యవహరించుటకు శక్తిచాలదు. కావున నీప్రత్యుత్తర మన్యథాబుద్ధి నవలోకింపక యాచరణీయము నాలోచించుఁడు.

శ్రీ దుర్గాయై నమః

కాలస్వభావము.

గీ॥ సతతజనపదసంచార జనితతీవ్ర
విముఖతను జేరినాఁడను విపినమందుఁ
గల యొకానొక గంధవృక్షంబుకడకుఁ
బరమనిర్మలమైన భావమ్ముతోడ॥

గీ॥ అంత నా తరుకాండ మధ్యంబునందు
నాదునామంబు లిఖియించి నాల్గుదెసలఁ
గలయఁజూచుచు నున్నంతఁ గాంచనయ్యె
నచట శిలయొండు శయనార్హమౌచు నాకు॥ 2

గీ॥ స్వచ్ఛతరభాను తీక్ష్ణాతపంబుచేత
ఘర్మజలబిందు సందోహకలితమౌచుఁ
గరముడస్సినమేనితోఁ గదలి యా శి
లాసనంబునఁ గూర్చుండి హాయిగంటి॥ 3

గీ॥ వనరమామణి సహజ లావణ్యదర్శ
నోత్సవజనిత పారవశ్యోద్రుతంబు
వట్టి పాషాణనిర్మిత ప్రతిమభంగిఁ
జేసివైచెను నన్నంతఁ జిత్రముగను॥ 4

గీ॥ ఎంతకాల మిట్లుంటినో యెఱుకపడదు
కాని భావంబు స్వస్థతఁగాంచుసరికి
అరుగుచున్నాఁడు దిననాథుఁ డస్తగిరికిఁ
గాలయామిని కోడికాఁబోలుఁ జూడ॥ 5

గీ॥ చండకరుధాటిచేఁ జాల శ్రమను జెంది
నట్టి జీవకోటికిఁగల్గు నలుపుదీర్ప
విసరుచున్నారు మెలమెల్లఁ బ్రీతి గల్గి
పవనడింభకు లాకువీవనలఁ గూడ॥ 6

గీ॥ అపరదిక్కునఁ గెంజాయ లావహించె
లోకబాంధవు తేజంపు జోకవీఁగె
పక్కిరొదరొద లెల్లెడఁ బిక్కటిల్లె
మెల్ల మెల్లనఁ జీఁకటు లల్లుకొనియె॥ 7

గీ॥ ధరణియందున వ్యాపించుఁ దమసమడఁచు
రాజరాకనుగోరు తారాగణంబు
తళుకుతళ్కను వింత కాంతులు చెలంగ
వేచియున్నది యాకాశవీధియందు॥ 8

(స శే ష ము.)

సీ॥ పరులుచూచిన మమ్ముఁ బరిహసించెదరంచు
విసరించి దుర్వృత్తి విడువరయ్య
కూటసాక్ష్యంబులు కులనాశకములంచుఁ
దలపెట్టి సత్యంబుపలుకరయ్య
దుర్మతాచారంబు కర్మబాహ్యంబంచు
గమనించి సద్గతిగాంచరయ్య
కుత్సితాశయమెల్లఁ గూలంకషంబంచుఁ
దృజియించి సద్బుద్ధి నందరయ్య
గీ॥ కలఁతలొందిన లాభంబు గలుగఁబోదు
దురితములొనర్చిన సుఖంబుదొరకఁబోదు
పాడిదప్పిన దుష్కీర్తి జాడవోదు
న్యాయమతులార! యో భారతీయులార! 106

చ॥ తృణములు సాయకంబులుగ నేర్పడఁజేసి యనేకసంగరాం
గణములలోననిల్చి త్రిజగత్పతి వచ్చిన వచ్చుఁగాక మా
కణువు భయంబులేదను మహర్షులసత్వము లెన్నఁడింక బ్రా
హ్మణులకుఁగల్గు నింతటిదురాగతముం ద్యజియింపకుండినన్ 107

ఉ॥ ధర్మ మధర్మమయ్యెను నధర్మము ధర్మముగాఁదోడంగె స
త్కర్మ మకర్మమయ్యెను నకర్మము కర్మముగాఁదోడంగె నీ
మర్మము లంతకంత కధమమ్ములుగాఁ గనుపట్టుచుండె నే
ధర్మముగా చెడెన్ మనకృతఘ్నులనింక వసుంధరాస్థలిన్ 108

చ॥ హితమునెఱుంగలేక వచియించెడిధర్మము లెట్టివైన సం
గతులనెఱుంగఁజాల కెసకమ్మున సత్యముఁజెప్పనా శ్రుతి
స్మృతులనెఱుంగఁజాలక సుశీలములేని స్వకీయమర్వచః
ప్రతతుల నర్థహీనమగు రావమునం బ్రచురింపనేటికిన్ 109

సీ॥ ఆదిమద్రావిడులైరి బహిర్గ్రామ
వాసార్హతములైన శ్వపచులెల్ల
కమ్మబ్రాహ్మణులైరి కడ కక్షరజ్ఞాన
శూన్యాత్ములైనట్టి శూద్రులెల్ల
ఆర్యవిశ్వబ్రాహ్మణాగ్రణులైరి గొ
ట్టాలూదికొనెడి కంసాలులెల్ల
పద్మశాలిద్విజవరులైరి నూలు రేఁ
బవలు నేసెడి తంతువాయులెల్ల
గీ॥ బ్రాహ్మణులు స్వస్వవంశ ధర్మములనెల్లఁ
బరిహరించి కడుంగడు భ్రష్టులైన
కతన బ్రాహ్మణ్యమున కిట్టిగతులుగలిగె
న్యాయమతులార ! యో భారతీయులార ! 110

సీ॥ వ్యోమాంగణంబునం దుద్భవించినయంత
ధూమకేతువు చందమామయగునె
సరసీరుహంబుదు జన్మించినంతనే
పూదుమారము మధుక్షోదమగునె
అచ్ఛమైన జలంబునందుఁ బుట్టినమాత్రి
న త్తగుల్లలును రత్నములగునె
ఘనమైన జాతియందునఁ బుట్టినంతనే
పీన్గులమల్లయ్య పెద్దయగునె
గీ॥ బ్రహ్మవంశంబునందునఁ బ్రభవమొంది
నంతమాత్రన బ్రహ్మవిద్యానభిజ్ఞు
లగుదురే బ్రాహ్మణోత్తము లవనిలోన
న్యాయమతులార ! యో భారతీయులార ! 111

"కళలవలెన్ జరించుచుఁ బ్రశాస్తి వహించు శతావధానులే కవులిఁక వారి పేరులు జగద్విదితంబులు చెప్ప నేటికిన్॥

అనుపాండవవిజయప్రస్తావనవలెనే బాలరామాయణప్రస్తావనయు నుండవలయునుగదా? అట్టియాశ తిరుపతిశాస్త్రికిని లేదు. వెంకటశాస్త్రి కపుడు చికిత్సకులగు సుప్రసిద్ధవైద్యులు శ్రీమదాకొండివారికిని లేదు; గాని జాతకమునందలి నమ్మకముచే వెంకటశాస్త్రికి మాత్రము మరణశంక లేదు. బుద్ధచరిత్రకు సంబంధించిన శేషము వినుఁడు. ఇందెవరి దేపద్యమో మాయిరువురకుఁదక్క నిర్ణయింప శక్యముగాదు. అక్కడికిని మీకు విడఁదీయఁ గుతూహలము కలదేని బుద్ధజన్మ, బుద్ధచరిత, లైటాఫ్ ఏషా, ఈమూఁడును దగ్గఱనుంచికొని అందు లైటాఫ్ ఏషా, లోని మొదటిభాగమున నుండు 400 నూఱులును వెంకటశాస్త్రివి యనియు, తక్కిన 600 నూఱులును ననఁగా సంస్కృతమునుండి యాంధ్రీకరించిన నాలుగు నూఱులును మొదటిరెండునూఱులునుగలిసి తిరుపతిశాస్త్రివని యునిర్ణయించుకొనుట యుక్తము. ఇట్లు కానిచో మీనిర్ణయ మొకపుడు సత్యమును వేరొకపుడు సత్యేతరమును నగుచుండును. శైలింబట్టి విడఁదీయఁగలగుదుమందురేమో! అది సాహసమాత్రము. ఇందెందఱో బొందఁబడినవారు కలరు. వారిని మేము స్వయముగాఁ జూచియున్నారము. ఆ కారణమును బురస్కరించికొనియే యింత వ్రాయవలసివచ్చినది. ఈవిషయమును మీకుఁ దెల్పుటకుఁ బాండవవిజయమునుగూర్చి యించుక ప్రస్తావించుచున్నాఁడను. సరస్వతీపత్రికలో మొట్టమొదట విజయము రచించి ప్రచురించినవాఁడు తిరుపతిశాస్త్రిగదా! ఆవిజయమును బ్రదర్శించినవా రిప్పటికి ననేకులు చదువరులలో నుండకపోరు. పిదప మూఁడవకూర్పునాఁటి కావిజయమే విజయోద్యోగనామములతో రెండు నాటకములై బందరుభైరవ ప్రెస్సునుండి వెలువడినది. ఉద్యోగములో మొదటి విజయములోని రెండంకములుమాత్రమే వెనుకటికవిత్వముగాని తక్కినది

కొ్రొత్తగాఁ జేర్చినదియే. విజయములోనో మొదటనొకయంకము పూర్తిగాఁ గ్రొత్తరచన. శ్రీకృష్ణకర్ణసంభాషణ ఘట్టమునఁ గొన్నిపద్యములేకాక మధ్యమధ్య

"హరిసారథ్యము లేదు, లేవకట? దివ్యాశ్వంబులు"

ఇత్యాదులు నూతనరచన అనునంశము పూర్వపు విజయమును నిటీవలివిజయోద్యోగములును జదివినవారికి విస్పష్టమే. ఇటీవల నీమార్పుచేసిన దెవరు? వెంకటశాస్త్రి. అందుల కీగీరతప్రథమ భాగములోని

తే॥ గీ॥ పాండవోద్యోగమునకుఁ దోడ్పడుమటన్నఁ
దీరదన్నట్టివాఁడ వీ భీరుకలహ మునకు.—

అను పద్యము బోధకము కాఁగలదు. ఇట్టి సందర్భమున నిటీవలఁ బాండవవిజయ ప్రథమాంకమున నున్న పద్యములలోఁ గొన్నిటి కర్తృత్వము నాకును మఱికొన్నిటి కర్తృత్వము మాతిరుపతిశాస్త్రికిని నిశ్చయించికొని తమయూహ నిక్కమా? కాదా? యను నంశము మావలన స్థిరీకరింపఁ దలఁచి మమ్ము నడిగినవారిని బలువురను మా శిష్యులలోనే మేము చూచియున్నారము. విజయములోని కృష్ణ భీష్మ యుద్ధాత్మక మగు ప్రథమాంక మిటీవలఁ జేర్పఁబడియున్నదను నంశము కూడ వారికి గోచరింపనియపుడు వారి కింకేమి గోచరించెడిని? మా జీవితకాలమునందే మామారచనలభేద మిట్లు కలగూరగంప గావించుచు "ముంజేతికంకణమున కద్దము" నపేక్షించునపు డింక భవిష్యద్విమర్శకుల వ్రాఁత లెట్లుండునోకదా? ఓ భవిష్యద్విమర్శకులారా? నామనవిని విని మీరు మాకవిత్వమున నేమేని విమర్శింతురుగాక; అది వానిది ఇది వీనిది యని మాత్రము వ్రాయ సాహసింపకుఁడు. నామనవి చిత్తగింపుఁడు. ఇంకను విడఁదీయనూకింతు లేని సరస్వతీపత్రికా ప్రచురణమును భైరవప్రస్సు ప్రచురణమును నూఁత చేసకొన్నచోఁ గొంతవఱకు మీరు కృతకృత్యులు కావచ్చును. ఇంకెన్నియో రహస్యము లిందుఁ గలవు.

గీరతమున నున్న మొదటి రిజిస్టరుత్తరము తిరుపతిశాస్త్రి చేవ్రాలుతో నున్నది. అది సర్వమును వెంకటశాస్త్రిది. ఇందులకా గీరతమందే వేఱొకటఁ గలదు.

(గురుదక్షిణనుండి)

చ॥ మొదట రిజస్టరుత్తరము మోటుతనం బగుపట్టకుండ నేఁ
గద లిఖియించి తిర్పతిని గయ్యముకై పురికొల్పినాఁడ॥

తిరుపతిశాస్త్రి చేవ్రాలుతో నున్న రెండవరిజస్టరుత్తరములోని సాక్షిపద్యము వెంకటశాస్త్రిది. విగ్రహారాధనలో నితరకర్తృకముగాఁ బ్రచురించిన "తిరుపతివెంకటేశ్వరతత్త్వము" సర్వమును దిరుపతిశాస్త్రిది. సందర్భశుద్ధికొఱకు దాని నస్యకర్తృకముగాఁ బ్రకటించితిమి. గీరతములో నిపుడు చూపిన సంగతులు కాక తక్కినచోట్ల నెటనేని తిరుపతిశాస్త్రి చేవ్రాలున్నచో నాపద్యము లతనివియే. "శాంతింపుండని రాయబారము" అను పద్యములక్రింద నతని చేవ్రాలు లేదు; లేకున్నను ఆర్యక్షత్రియ పత్రికలో

సీ॥ భవదుజ్జ్వలోద్దండ పవిగుంభనలకు గీరతరాజ శాంతిపర్వమ్ము సాక్షి॥

అని యెవరో ప్రచురించినారు. ఆపర్వమున నొకయక్షరముగూడఁ దిరుపతిశాస్త్రిది లేనేలేదు. ఇది యిటులుండుఁగాక. ఇతరకర్తృకముగాఁ బ్రకటితమైన బిడాలోపాఖ్యానములోని ప్రధానకథాభాగమెల్లఁ దిరుపతిశాస్త్రికవిత్వము. ఈయంశమున కీక్రిందిపద్యము బోధకముకాఁగలదు.

మ॥ గురువై శిష్యులఁ జేరఁ దీయునెడఁ దక్కన్ జెయ్యులెట్లున్నఁ ద
త్పరబుద్ధిన్ దిలకింపఁగా వలయుఁజెప్పన్ దగ్గవాఁ డౌనొ? కా
దో? రహస్యమ్ములు తెల్పియుం గలదొ? లేదో? యంచు నావేంకటే
శ్వరశార్దూల మమాయికం బెఱుఁగ దీచర్చాప్రకారమ్ములన్॥

మఱియు నీబిడాలోపాఖ్యానమునఁ గథాభాగములోని

ఆ॥ వె॥ జంబుకమ్ము లెన్ని శ్వానమ్ము లెన్ని కుక్కుటము లెన్ని పందికొక్కు లెన్ని
మనదిశాణమందుఁ దినుచున్న విప్పుడీ రోఁతుయోగముతిండి యొక్క లెక్క॥

అనుపద్యమును దీనియనంతరముననున్న కందపద్యమునుమాత్రము వెంకటశాస్త్రివి. మొట్టమొదటి పీఠికాభాగముగూడ వెంకటశాస్త్రిదియే. ఇట్లుస్వకృతములయ్యు సందర్భశుద్ధికొఱకు నన్యకర్తృకముగాఁ బ్రకటించినవి మఱికొన్నిగలవు. ఈవిషయము తత్త్వజ్ఞులగు మాశిష్యుల వలన లోకము ముందుఁ దెలిసికోవలసియుండును. ఈవిషయమిటులుంచి మేమిరువురమును వేఱువేఱుచోటులఁ బ్రవేశింపనిపూర్వము రచించిన రసికానంద శుకరంభాసంవాద లక్షణాపరిణయ శ్రీనివాసవిలాస శ్రవణానంద దేవీభాగవత ఏలామాహాత్మ్యాదులనుగూర్చి వినుఁడు. ఏలామాహాత్మ్యమున నేకొన్నిపద్యములోఁ దప్పఁ దక్కినసర్వమునుఁ దిరుపతిశాస్త్రిది. లక్షణాపరిణయము పీఠికలోని కొలఁది పద్యములు తప్పఁ దక్కిన సర్వమును వెంకటశాస్త్రిది. శుకరంభాసంవాదములో —

శ్లో॥ కాలే కోకిలకాకలీకలకలే"

అను శ్లోకమువఱకును వెంకటశాస్త్రిది. ఆశ్లోకము మొదలు తుట్టతుదివఱకును దిరుపతిశాస్త్రిది. దీనియాంధ్రీకరణములో నేకొంచెమోతప్పఁ దిరుపతిశాస్త్రిదే. రసికానంద ముభయులును గలిసి రచించినదియే. శ్రీనివాస విలాసములో రెండునాలుగాశ్వాసములు తిరుపతిశాస్త్రివి. తక్కినసర్వమును వేంకటశాస్త్రిది. దేవీభాగవతములో నాలుగు స్కంధములవఱకును నచ్చటచ్చటఁ దిరుపతిశాస్త్రి రచన కలదు. నవమ దశమ స్కంధములు మాయిరువురవియుఁ గావు. అన్యులవి. ఈ రెండునుగాక తక్కినసర్వమును అనఁగాఁ బంచమస్కంధము మొదలుకొని తుట్టతుదివఱకును వేంకటశాస్త్రిది. ప్రప్రథమకృతియగు శ్రవణానందమందో? ప్రథమాశ్వాసమునఁ జాలపద్యములు తిరుపతిశాస్త్రివి. తక్కినయాశ్వాసములలో నెక్కడనో యొక్కటి:—

సీ॥ తడఁబాటుచేతఁ జేయొడిసిపట్టి కటాక్షముంచుమా? యన నాలకించ నైతి—

ఇత్యాదులు కొలఁదిపద్యములు తిరుపతిశాస్త్రివి కలవు గాని యేమైనను నూటికిఁ దొంబదితొమ్మిదులు వేంకటశాస్త్రికవిత్వమే. శతా

వధానసారమైన నుభయులకవిత్వము నించుమించు సమముగనే యుండును గాని శ్రీకాకుళప్రయాణములోని యవధానములును నూజివీటిసంపూర్ణశతావధానమును గేవల వెంకటశాస్త్రికవిత్వము. నానారాజసందర్శనమున నూటికిఁ దొంబదులు వేంకటశాస్త్రిరచనయే. పాండవనాటకములలో విజయోద్యోగములనుగూర్చి యిదివఱకే తెల్పఁబడినది. తక్కిన జననాశ్వమేధ, ప్రవాస, రాజసూయములు కేవలము వెంకటశాస్త్రివి. గుంటూరుసీమసర్వమును వేంకటశాస్త్రిదియే కాని మధ్యమధ్య నుదాహరించిన యవధానపద్యములలోఁ దిరుపతిశాస్త్రి రచన కలిగియుండును. ఇట్లెన్నిటినని విడఁదీసి చెప్పఁగలను? ప్రథమముద్రణమున భైరవప్రెస్సు బందరు, అనియుండుటయు సరస్వతీప్రెస్సు కాకినాడ అనియుండుటయుఁ గొండొకగుఱుతుగాఁ జేసికొన్నచో మామారచనలు కొంతవఱకు బోధపడవచ్చును. మాలో నెవరేది రచించినను నుభయులపేరు లుండియే తీరును —

(జాతకచర్యనుండి)

చ॥ ఇరువురు గూడియే రచన యొప్పుగఁ జేయుదు రొక్కవేళ నొ
క్కరొకటి యొక్కరింకొకటి కైకొని చేయుదు రందు హెచ్చుత
గ్గొరులకుఁ గానరాక యది యొక్కరు చేసినభంగినుండు నొ
క్కరు రచియించి రేనియును గాఁదగుఁ దిర్పతివేంకటీయమై॥

ఈ మామొట్టమొదటి యేర్పాటును బట్టియే మామాకవిత్వముల కభేదశైలీగరిమను బాటింపఁ గోరెదను. లేనిచో మేమింతకాలమెట్లు విడివడకుండఁ గలము? సంస్కృత సమాసములు తఱుచుగా నున్న మాత్రముననే ఆరచన యిందొక్కరిదనియు ముద్దులొలుకు తెలుఁగుపదములున్నచో నది వేఱొక్కరిరచనయనియు భ్రమింపకుఁడు. తెలుపవలసినది తెల్పితిని. ఇఁక మీచిత్తము. మీరేమేని యనుకొనుఁడు. మాలో మే మిట్లనుకొనువారము ;—

(శాతకచర్యనుండి)

చ॥ నయమునఁ గులమ్ము రూపము మనమ్ము గుణమ్ము సమమ్ముగా సహా
ధ్యయన మొనర్చుచున్ జనులు దమ్మనిశమ్ము నుతింప నెవ్వరే
నియమునఁ దముఁ జూచి సంతసము నెమ్మది నూనఁ జరింపుచుందురీ
యయుగళకు లేదు భేద మరయంగఁ గుటుంబములందుఁ దక్కినన్॥

ఆ॥ వె॥ అడివి యూసిరికాయ యలసముద్రపుటుప్పుఁ గలియురీతి మైత్రి గలిగి వీర
లచటఁ జదువుచుండి రంతట వచ్చె గణేశ్వరోత్సవమ్ము లెసఁగు చవితి॥

చదువరులారా? మామాకవిత్వములను గుఱుతెఱుఁగు మార్గ మింతవఱకు స్థాలీపులాకన్యాయమునఁ జూపియుంటిని. ఇంతవఱకుఁ దిరుపతిశాస్త్రిగారును నేనును విడివిడిగా వేఱువేఱుచోటుల నున్నప్పటి సంగతులే వ్రాయఁబడినవి కాని మేము మొదట నేరీతిని గలిసితిమో, కలియకున్నపుడు మేమెచ్చటఁ జదివితిమో, అన్యోన్యము నెఱిఁగిన వారమో కామో ఈ విషయమై ప్రస్తావింపనేలేదు. పై నుదాహరించిన "అడవియుసిరికాయ" పద్యములోని "అచటఁ జదువుచుండిరి" అనుచోఁగల "అచట" అను పదమునకు గురువుగారి నివాసగ్రామ మగు కడియెద్ద యను చిన్నపల్లెయర్థము. ఆకడియెద్దగ్రామమునకుఁ దిరుపతిశాస్త్రిగారిగ్రామమగు నెండగండి దక్షిణమున రెండామడలో నున్నదనియు వెంకటశాస్త్రి తాత్కాలికనివాసమగు నేనాముగ్రామము సుమారామడదూరమున నున్నదనియు వీరిరువురును నంతకుమున్న,అనఁగా శ్రీబ్రహ్మయశాస్త్రులవారియొద్ద విద్యాభ్యాససందర్భమునఁ గలియుట తటస్థించినదనియు నెఱుఁగఁగోరెదను. దేవీభాగవతపీఠికలో నీయంశము కొంతసంగ్రహముగానున్నయది. ఇందుమఱికొంత విస్తరించుచున్నాఁడను. మనకథానాయకుఁడగుతిరుపతిశాస్త్రిగారు జనియించినదినముప్రజోత్పత్తి సం॥ ఫాల్గునశుద్ధదశమీ బుధవారము. ఇతఁడుపనయన మగునప్పటికే తండ్రిగారివలన రఘువంశకుమారసంభవములు చదివెను. నాఁటిదినముల

లో నెండగండిస్కూలులో నుపాధ్యాయులుగా నున్న యితనియక్షరాభ్యాసగురువులగు బ్ర॥ శ్రీ॥ బూరుగులసుబ్బారాయఁడుగారుకూడ నంతో యింతో యితనికిఁ గావ్యపాఠగురువులని యితఁడు చెప్పఁగా వింటిని. ఈ సుబ్బారాయఁడుగారి నిటీవల నేను జూచినాను. బాల్యమునందలి యీతని బుద్ధిమత్తను జెప్పి సంతసించుచుండువారు. వీరిసాహిత్యము కడుమంచిది. మాశాస్త్రులవారు స్వవిద్యార్థిపోషణమునకై జల్లిసీమప్రాంతముననున్న రాచమండలమును బ్రతివత్సరమును యాచించి ధాన్యాదికము సమకూర్చుసందర్భమునఁ బైని చెప్పిన సుబ్బారాయఁడుగారి సందర్శనము మేమిరువురమును జేయుచుండువారము. ఆయన యితని నప్పుడప్పుడు వాల్మీకిరామాయణాదికమునఁ బరీక్షించి మిగుల నితనియన్వయ జ్ఞానాదికమునకు సంతృప్తినదుచుండువారు. ఇతఁడు స్కూలుచదువుతోపాటుగాఁ గాళిదాసత్రయమువఱకును పైనుదాహరించిన యిరువురుగురువుల వలన హేలగా నేర్చికొని పదునాల్గువత్సరములప్రాయమునఁ గోనసీమకు విద్యార్థియై చని యట గంగలకుర్తియగ్రహారమున మాధుకరము నెత్తికొనుచు గరిమెళ్ళలింగయ్యశాస్త్రులవారియొద్ద భారవి లోనగు కావ్యములును భారతచంపువు లోనగుచంపువులును మఱికొన్ని భాణములును హేలగా నభ్యసించి యటనుండి శాస్త్రాభ్యాసమునకై విజయనగర మరిగెను గాని యేకారణము వలననో యట నుండక వెంటనే స్వగ్రామమునకువచ్చి సమీపగ్రామమగు పిప్పరలో బ్ర॥ శ్రీ॥ పమ్మి పేరిశాస్త్రులవారియొద్ద మురారినాటకములో నాలుగంకములును ఆగ్రామవాస్తవ్యులేయగు వేఱొకశాస్త్రులవారియొద్ద సంగ్రహన్యాయబోధినుల వఱకుఁ దర్కప్రకరణములును కొలఁదిమాసములలోనభ్యసించి యంతకుఁ గొలఁదిమాసములక్రిందటనే విద్యాభ్యాసము చాలించి కాశీక్షేత్రమునుండి స్వదేశమునకు విచ్చేసి యప్పుడప్పుడే దేశస్థులకు విద్యాదానమున కుపక్రమించిన బ్ర॥ శ్రీ॥ చర్ల బ్రహ్మయ్యశాస్త్రులవారి సందర్శనమునకై

బయలు వెడలెను. ఇతఁడిట్లు భావిగురువుగారి దర్శనమునకు శ్రీవారి గ్రామమగు కడియెద్దకుఁ జనుచుండఁగాఁ ద్రోవలోఁ బెంటపాడుగ్రామములో శ్రీవారు కనుపట్టి భావిభాగ్యోదయమును సూచించిరి. అపుడు కారణాంతరమున నాగ్రామమున విచ్చేసియున్న సుప్రసిద్ధపురుషులు శ్రీమా॰ మాడభూషి వేంకటాచార్యులవారికతమున శ్రీమా॰ భావిగురువులు నాఁడు పెంటపాడు విచ్చేసిరి. సుప్రసిద్ధులగు మా॰రా॰ కొండపాటి వైయాకరణసోదరులకును మా॰ శాస్త్రులవారికిని నాఁడాయపరపండితరాయ బిరుదాంకితులగు నాచార్యులవారిసభలో శాస్త్రార్థము జరుగుచుండఁగా మన తిరుపతిశాస్త్రి యట్టి సుసమయమున గురుసన్నిధికి వచ్చెను. ఆయాచార్యుల వారు నైకవారవిరచిత శతావధానులని యెఱుఁగనివారే లేరు. వారు సభాసదులగు పండితులకోరికమీఁద నాఁడుపదిమందికిఁ గవనము చెప్పినరీతి మన తిరుపతయ్యగారు చూచిరి. ఈసందర్భము సర్వజిత్సంవత్సరమాఘమాసమున జరిగెను; గావున నప్పటికి మనకథానాయకునకుఁ బదునాఱువత్సరము లింకను నిండలేదు. శ్రీశాస్త్రులవారియొద్దకు వచ్చునప్పటికే యితనికి శబ్దశాస్త్రసమన్విత మగుసాహిత్య మలవడియున్నదని వ్రాసిన యాంధ్రపత్రికలోని వాక్యమును గించిత్తర్కశాస్త్రసమన్వితసాహిత్యమని మనము సవరించుకొననగు, మఱియు "వెంకటశాస్త్రిగారికి చక్కనిసంస్కృతసాహిత్యముతోఁగూడిన ఆంధ్రకవితాశక్తి యలవడినదనుచోట, యత్కించిచ్ఛబ్దశాస్త్రమిళితమగు తగుపాటిసంస్కృతసాహిత్యముతోఁగూడిన" అని సవరణచేసికోవలయును. గురుసన్నిధికిఁ జేరునప్పటికి వెంకటశాస్త్రికన్నఁ దిరుపతిశాస్త్రి సంస్కృతసాహిత్యములో నధికుఁడు, తక్కినవిద్యలలో వెంకటశాస్త్రి యధికుఁడు. వెంకటశాస్త్రి కంతకుమున్నే యత్కించిచ్ఛబ్దశాస్త్ర మలవడినదనునంశము నీ క్రిందిపద్యములు తెల్పును—

—* నరాదిత్య మాహాత్మ్యము *—

వ॥ అనినవిని ఋషులిట్లనిరి, ౧౪౫

క౦॥ “మాహిత్థయనెడిదేవత యా హాటకనాథు క్షేత్రమందునఁ గలదం,
టిహితముఁ బడయ నెవ్వఁడటఁ దా హితమతి మున్నునిలిపెఁ దద్దైవతముల్” ౧౪౬

క౦॥ అనుటయు సూతుండిట్లను, “మునులార! యథర్వమంత్రమూలమునను దా
మును! శోమ(?)ణీసమాహ్వాయఘనవిద్య నగస్త్యమౌని గడియించుటయుల్ ౧౪౭

క౦॥ ఆవిద్యవలనఁ దాబారావార మ్ముదకపూర రహితముగాఁగఁ
గావింపఁబడుటయును మును పావధిగను, మీరువినిన యాఖ్యానము యా, ౧౪౮

వ॥ పరమేశ్వరియగు శోమణి యట్లు సముద్రంబునంతయు శోషింపఁజేసి మిత్రా వరుణపుత్రుండగు నగస్త్యమౌనిల నిల్పఁబడుటయు నమ్మహాముని “మాహిత్థంబగు మదీయ సకలశుభంబును సాధించితికావున మాహిత్థయనుదేవతవై చమత్కారపురక్షేత్రంబునఁ బూజింపంబడియెదవు. అందున్నని న్నెవండు భక్తియుక్తుండై యాథర్వణమంత్రంబులం బూజించు వాఁడు మనివంతకాలమ్మును మంగళంబులం బడయంగలిగెడిఁ గావున రయంబ యప్పురంబున కరుదెంచి ద్విజసంరక్షణార్థమై నాకు సన్నిహితవగుచుండు”మని వాక్రుచ్చుటంజేసి యాయమ యాస్థలంబున వరదేవతయై యున్నయది. అట్టిపుణ్య క్షేత్రంబున కాకరంబయ్యు రత్నశృంగగిరి కదల మొదలిడుటయు స్కందుండు స్వ శక్తిచే దాని నణఁచివైచె. మఱియును. ౧౪౯

క౦॥ నతుఁడు ప్రతిష్ఠించిన భాస్కరుఁడు నరాదిత్యసంజ్ఞఁ గ్రాలెడి నటఁ, ద
ద్వరదైవతమును రవివాసరమప్తిం గన్నఁ బాపచయము లడంగుల్ ౧౫౦

ఆ॥ ఒలయ దరులనలని యలజడి, జాడ్యము ల్లొలఁగు, ధనముగూడఁ దోనకలుగు,
ఆదివాసరము నరాదిత్యుదర్శనం బెంతకేనిచాలు, నేమిగలదు? ౧౫౧

వ॥ అవ్విధంబున నందు గోవర్ధనధరుండగు జనార్దనఁ గార్తికశుక్లప్రతిపత్తిథిని దరిసించి: వాని నిలయంబున నాలమందలు నీరోగంబులై వర్తిల్లెడి, సాక్షాన్మన్మథ శరీరుండగు హరియు సర్వకామప్రదాయకంబును సర్వవిఘ్నహరుండును నగు వినా యకుండును నర్జునుచేఁ బ్రతిష్ఠింపఁబడి యంద యుఁ రారుచుందురు, చతుర్థిని మోదకాశ (?)ంబుల నవ్వినాయకుఁ బూజించిన సర్వవిఘ్నవినిర్ముక్తుండై వాంఛితఫలంబుఁబొందఁగలి గెడి,భూదేవపి తార్థంబుగా నాదేవుఁ డందున్న వాఁడు, కార్తికశుక్లద్వాదశీదినంబునం దాథర్వణమంత్రంబుల నాదేవుం బూజించినఁ బరమపదంబు సంప్రాప్తించు. అచటి

పరమతేజస్వులగు నరనారాయణుల నుభయులను ద్వాదశీదివసంబున దరిశించి సేవించిన జరామరణరహితంబగు పదంబు లభియించెడి, ౧౫౨

ఆ॥ తీర్థయాత్రకు వెడలి తిరుగుచు విజయుండు హాటకేశ్వరమున కరిగి వేడ్క
  నఖిలతీర్థమహితమై యుండుటను గాంచి తృప్తుఁడగుచు రవి ప్రతిష్ఠ చేసి, ౧౫౩

క॥ నరనారాయణమూర్తుల వరుసఁ బ్రతిష్ఠించి మఱియు వారలయెదుటన్
  నరసింహుని గోవర్ధనధరుని బ్రతిష్ఠించి మించెఁ దన్నరుఁ డచటన్, ౧౫౪

క॥ ఈవిధమునఁ గౌంతేయుఁడు దైవతపంచకము నిలిపి తత్పురగతులౌ
  భూవిబుధుల రావించి యథావిధిగ నమస్కరించి ధనమిడి భక్తిన్ ౧౫౫

క॥ «ఏనిటఁ దేగుళులఁ బాపెడి భానుఁ బ్రతిష్ఠించినాఁడ, బైపని మీచేఁ
  గానున్నది, యోజింపుఁడు" నా నాతనితోడ బ్రాహ్మణవ్రజ మెల్లన్ ౧౫౬

ఉ॥ «నమ్మకముంచి మాపయి ధనంజయ! పొమ్ము పురమ్ముఁజేర, ని
  త్యమ్మును నీదు శ్రేయమునకై ప్రియతింతుము" నాఁగ వెండి వి
  త్తమ్మధికమ్ముగాఁగ నిడి తద్ద్విజవర్యుల వీడికోలు ల
  హ్యమ్ముగ స్వీకరించి చనె నర్జునుఁ డెంతయు సంతసమ్మునన్, ౧౫౭

—♦ వి ష క న్యా కో త్ప త్తి ♦—

క॥ అనవుడు «శర్మిష్ఠాఖ్యను ఘనమగుతీర్థం బొకండు గలదంటివి ము,
  న్ననఘా! యెటులఁదయొద వెనో వినుచుము తన్మహిమమును సవిస్తరముగ" నాన్

  వ॥ రౌమహర్షణి యిట్లనియె,

క॥ అలరారెడి వృద్ధుఁడను నొక యిలాతలేశుఁడు, శరణ్యుఁ, డెల్లరయందున్
  బలుకూర్మిగలఁడు, బ్రాహ్మణ్యులలో గణుతింపఁదగిన యోగ్యతముండున్,

చం॥ అతఁడు సమస్తలక్షణసమన్విత పాణిగృహీతి గాఁగ నా
  పతిరతమీఁది కూర్మి తన ప్రాణములందును లేకయుండుడున్
  సుతఁగనె నాపె పెత్తనముచొప్పుమీఁదట సర్వశాస్త్రగ
  ర్హితమగు వాసరంబున మహీసురులార! యదృష్టవైఖరిన్, ౧౬౧

  వ॥ అంత నయ్యనంతాకాంతుండు జ్యోతిశ్శాస్త్రవిదులగు భూవిబుధులఁ బిలిచి యీకన్యక యెటువంటిదయ్యెడుఁ జెప్పుఁ"డనుటయు వారలిట్లనిరి, ౧౬౨

తే॥ "చిత్రయందున భానుఁడో శీతకరుఁడో సంచరింపఁ జతుర్దశి జననమందు
  కన్యకను విషకన్యకఁగా గణింతు రృకనహీపాల ! యాగమవిహితశీల! ౧౬౩

తే॥ ఎవ్వఁ డీవిషకన్యక నెలమిఁ బెండ్లియాడు షణ్మాసముల కంతమందు వాఁడు,

ధనముగృహమైన నద్దానిజనమైన యాలుసెలలను వైభవహానిఁగాంచు, ౧౬౪

కం॥ పుట్టినయిలు పెట్టినయిలు నెట్టన హరియించుఁగాన నీ వీపట్టిన్
జట్టనవిడు, మాయుక్తులు చుట్టముల హితోక్తులుగను జూచెద వేరిన్" ౧౬౫

వ॥ అనినవిని యమ్మహీనాథుం డిట్లనియె, ౧౬౬

చ॥ "విడిచిన నింటనుంచినను వెన్కటికర్మ మెటుల్ ఫలించు, మేల్
సెడుగులు క్రొత్తగా మనకుఁ జెందనశక్యము, లట్లుగాన ముం
దిడుకొన కర్మముల్ బుడుత నెట్లు త్యజింతును? మున్ను చేయఁగాఁ
బడినది పోదు, చేయనిది ప్రాప్తముగాదు, భయం బికేటికిన్, ౧౬౭

తే॥ ఆయువుం గర్మమును విత్త మర్థమంత మైదు గర్భస్థదేహికే యజుఁడు గూర్చు,
పుష్పఫలములు చెట్లపైఁబోలెఁ బూర్వకర్మము ఫలించుచుండు సకాలమునను, ౧౬౮

కం॥ ఎవఁడు శుభాశుభములఁ బ్రాగ్భవమున నెవ్విధముగాను గావించెడినో
అవియన్నియు నతఁ డేతద్భవమందున ననుభవించుఁ దప్పక సతమున్, ౧౬౯

కం॥ ఎటు లాలమందలోపలఁ దటుకునఁ దనతల్లి నెఱుఁగుఁ దప్పక వత్సం
బటు కోటిజనులలోపల నెటులో కర్మంబు కర్త నెఱుఁగంగలుగున్, ౧౭౦

తే॥ పూర్వకృతమున కన్యథాపొనరుపంగఁ జాలఁ డెంతటి తనుబలశాలియేని,
ధీరుఁడై బుద్ధిబలమున వేఱుచేయఁదలఁపఁ బ్రభువట్లు కర్మమద్దాని నాఁగు, ౧౭౧

ఆ॥ స్వకృతకర్మమునకు ఫలములై సుఖదుఃఖములు శరీరధరులఁ దొలఁగకుండు,
కలదె వానిమీఁదికర్తృత్వ మొకరి, కహంకృతిని వహింతు రంతెకాని, ౧౭౨

ఆ॥ పరువులెత్తఁ దోన పరువెత్తుఁ గర్మంబు, పండుకొనినఁ దాను బండుకొనును,
నిలువఁ దానుగూడ నిలుచుండు నేకాని కదల దొంటుకడకుఁ గర్తవిడిచి, ౧౭౩

ఆ॥ ఎటుల నెండనీడ లెడఁబాయకుండెడు నటులఁ గర్మకర్త లెడఁబాయ,
రవని క్షేత్రమునను నెది భోజ్య మట కీడ్వఁబడును దాప్రిటఁబోలె బలిమి నతఁడు, ౧౭౪

భుజంగప్రయాతము॥ ప్రమాణంబు కర్మంబ ప్రాణ్యాళికిన్ సౌ
ఖ్యమున్ దుఃఖముం జెప్పనేఁ జూచోఁ, దై
లముం బాయుపై దివ్వెలంబోలె నిర్వా
ణముం గల్గుఁ గర్మంబునన్ ముక్తుఁడౌపైన్, ౧౭౫

సీ॥ జపియింపఁబడఁగాక సంప్రక్రియమాణమై మహిత బాలాముఖ్య మంత్రసమితి
సలుపఁగఁబడఁగాక లలి నిరాహారతఁ ద్రిణయవాదులఁగూర్చి తీవ్రతపము
ఈయఁగఁబడఁగాక యింటనుండు సమస్తవస్తువు లూభదేవవర్గమునకు

సేవింపఁబడుఁగాక పావనతమములై దిగ్దేశములనుండు తీర్థరాజి
ఆ॥ తీర్పఁబడునుగాక దేహశ్రమమునోర్చి సకలవిధములైన సంయమములు
పూర్వకర్మమునకుఁ బూర్తిగా వశమైన జంతువులను మనుపఁజాలవెవియు ౧౨౬

కం॥ ఋతుకాలకృత రతిని గృహపతిచే సతికుక్షినునుపఁబడు వీర్యంబున్
ధృతమై వృద్ధింబొందెను క్షితిఁ గర్మవశంబునన యచేతనమయ్యున్, ౧౨౭

తే॥ అన్నపానాదికములైన యఖిలభక్ష్యములును గ్రమముగ జీర్ణమైపోవఁగలుగు
నుదరమున నేల జీర్ణింపకుండు గర్భ మవనిసురులార! పండితప్రవరులార! ౧౨౮

కం॥ కావునఁ గర్మకృతములై జీవులకు శుభాశుభములు చేకురునని నా
భావమునంగల నిశ్చయమేవిధమున మీరు నిశ్చయింతురో యెఱుఁగన్, ౧౨౯

ఉ॥ దైవము రక్షసేయ భువిఁ దా మనుచుండు నరక్షితంబు, త
ద్దైవహతంబు నష్టమగుఁ దద్దయు రక్షితమై, యనాథమున్
జీవములన్ ధరించును వనిన్ విడువంబడికూడఁ, బల్వురన్
సేవలుసేయుచుండినను జెల్లియతీరు గృహంబులోపలన్, ౧౩౦

—* శ ర్మి ష్ఠా మా హా త్మ్య ము *—

చం॥ అనియిటు నిశ్చయించి విభుఁ, డవ్విమకన్యక వీడ కర్మిలిన్
బెనుచుచుఁ బెద్దఁజేసి యొగిఁ బెండిలికిం బ్రయతించెఁగాని య
వ్వనిత వివాహమాడుటకు వాంఛ జనింపకపోయె భూమి నె
వ్వనికిని, భూసురుల్నడువు వాక్కులనుండి; యిఁకేమగన్వలెన్, ౧౩౧

వ॥ అంత నక్కన్నియ జనకశర్మిష్ఠవనంబొనరించుకతంబున శర్మిష్ఠనాఁ బ్రఖ్యాతి యయ్యె, నంతలోన నమ్మహీపతిశత్రువులు క్రుద్ధులగుచు వచ్చి రాష్ట్రంబు నెల్లెడం జుట్టుకొనుటయు నతండును గ్రుధావిష్టుండై నివర్తనమందు మృత్యువు విడికొని సహైన్యంబుగ నెదుర్కొనియె. ఇరుపక్షంబులవారికిని యమరాష్ట్రవివర్ధనంబగు మహాహవంబు జరుగుటయు దశమదినంబునం దందఱు నొక్కపెట్టున నాజగజెట్టిం జుట్టుకొని జీవంబులకుం బాపిరి. హతశేషులగు తత్సైనికులు దుఃఖించుచు స్వపురంబునకుం బోయిరి. అరిసమూహం బంతటంబోక తత్పుత్రులం బరిమార్పఁ బట్టణంబుఁ బరివేష్టించుచుఁ బౌరులెల్లరుం గూడుకొని ౧౩౨

కం॥ "ఈపాప జననమందియు భూపాలుం బొలియఁజేసెఁ, బురరాష్ట్రములున్
వే పాడుగాఁగనున్నవి, కాపాడంబడుట యెట్లొకొ యిఁకమీఁదన్, ౧౩౩

ఆ॥ బిడ్డమీఁదనున్న ప్రేమమ్మునను జేఁడు విన్నపోయెఁగాని వీరినడుల
జననిపుట్టినుండి తుమపైనఁ బడునాఁడె యనిరి దోషరహితయనుచు ద్విజులు, ౧౮౪
ఆ॥ కాన వీడు పొడుగాకపూర్వంబ యీపుటిలఁ బురము వెడలఁగొట్టుఁ,, డనియు
“తలఁపుఁ”డనియు మఱియుఁ బరిపరివిధములఁ “గట్టుకొట్టు,” మనుచుఁ దిట్టుటయును,
కం॥ అవిమకన్యకయును దను వేవిధములఁ దిట్టుకొనుచు వెఱయును మొఱయున్
వావిరిగా నడురేయిని జావునకుఁ దెగించి సరవిఁ జనె వనభువికిన్, ౧౮౬

చం॥ చనియట నొక్కచోఁ గనియె సంయమివర్యసహస్రసంకులం
బనఘము హాటకేశ్వరము, నయ్యెడ జ్ఞప్తికివచ్చెఁ దాను ప్రా
గ్జననమునందు మాదిగదిగాను వసించుచు దప్పిగొన్న యా
వునకు జలంబువోసి యసువు ల్దగ నిల్పుట యామె యాత్మకున్, ౧౮౭

కం॥ “గోసంరక్షణమే ఘన, మీసంరక్షణము హాటకేశ్వరమున నై
వాసి మఱింత గడించుటఁజేసియ నే జననమైతి క్షితిపతి యింటన్,, ౧౮౮

ఆ॥ అని యెఱుంగఁగలిగె నవ్విమకన్యక పాఱులార! పూర్వభవ విధంబు,
సత్యముగను నాపె చాండాలియే పూర్వ, మతిదరిద్ర రాలు, నన్నహీన, ౧౮౯
కం॥ దారిద్ర్యంబున సంతతి భూరితరంబగుటఁజేసి పుట్టం బెఱుఁగన్
బ్రారంభించిరి బిడ్డలు, పోరం బెట్టం గడఁగిరి “బువ్వో,, యనుచున్, ౧౯౦

ఉ॥ పిల్లల వెంటవేసికొని బిచ్చము నెత్తుచుఁ బల్లెపల్లె యి
ల్లిల్లుఁ జరించు దన్నెలఁత జ్యేష్ఠపుటెండఁ బిపాసపెల్లు తో
నల్లన హాటకేశ్వరము నందకుఁ జేరుడు నల్పనీరవా
రోల్లసితంబు గానఁబడె నొక్కటి సూక్ష్మజలాశయం బటన్, ౧౯౧

తే॥ దానిచేరువ నొకయావు దప్పిగొన్నదై “యెవండిట నీరొసంగు నా,, యటన్న
యాశ నాశలుదిలకింప నామెయెడఁద కరఁగి నీరయ్యె, నయ్యనుకంప యేమొ! ౧౯౨

ఆ॥ బిడ్డలకును దనకుఁ బేరెండధాటికి నాల్క లెండుచుండినను సహించి
ఉన్న నీరమంతయును గోవునకుఁబోసి దప్పిఁదీర్చె; దానిదయ గనుండు, ౧౯౩
ఆ॥ తనకుఁ బిల్లలకును ద్రావ నీర్లేమిని బుడమిపైనవ్రాలి పొలిసి రోజ,
తద్విశేషమునన తచ్చర్మకృన్నారి ప్రభవమందె రాజభవనమందు, ౧౯౪

ఆ॥ పూర్వకర్మమునను బుట్టెను విమకన్యగాఁగ”నను నుఁ“ద తక్కకర్మ మెద్ది?
స్వకులనాపకత్వ మకట! యెల్లేర్పడె నుడువు”మనుచు వారు లడుగుటయును;

కం॥ ప్రీతాత్ముండై యంతట సూతాత్మజుఁడనియె, "నపరిశుద్ధాత్మక గా
నా తెలివ తిరుగుచును గలధౌతమయంబైనగౌరిఁదాఁగనె నొకటన్, ౧౯౬

మ॥ జనసంచారము లేకయున్న తటి నాచాండాలి యా స్వర్ణగౌ
రిని బల్మిన్ హరియించి వేగముగఁ జేరన్ దూరదేశంబు, నె
వ్వనికో యమ్ముగ ముక్కలన్ సలిపె, నావార్తన్ మహీభృద్భటుల్
విని వెన్వెంటనవచ్చి పట్టికొని రవ్విశ్వస్త భర్త్సించుచున్ ౧౯౭

కం॥ వడిఁ ద్రవ్వి మట్టిపెడ్డల బడితలఁ బ్రహరించి వీపు బ్రద్దలుగాఁగన్
పిడికిళ్లఁబొడిచి నెత్తుటఁ దడిసిరి యాబిడను భూమిధవభటవర్యుల్ ౧౯౮

ఉ॥ స్త్రీవధ గూడదంచుఁ బరితృప్తిని జెంది కృతంబుతోన రా
ష్ట్రేవరు లంత్యజాతిసతిచే హృతమైన పసిండి గొంచు నెం
తే వడి నేగి, రీకలువ మే విషకన్యకయాటకుం గతిం,
బావిధ మన్యజన్మవిధ మామె యెఱింగి యనంతరంబునన్ ౧౯౯

కం॥ ఆవునకుం దాఁబోసిన జీవనమే తృతిప్రియత్వసిద్ధినిగూర్చెన్
గావున నాజీవనపుం దావలమున నొక్క చెఱువు త్రవ్వించెనెసన్, ౨౦౦

సీ॥ నిర్మల మధుర పానీయసంపూర్ణంబు దీపవతీనాయకోపమంబు
చారుసరోజినీ సముదాయకలితంబు సోపానరచనాతిసుందరంబు
మత్స్యకచ్ఛప శింశుమారసంబాధంబు హంససారసబకాద్యన్వితంబు
బహుళతీర్థస్నానఫలదానదక్షంబు పాతాళపర్యంతభాసురంబు
అగుచుఁ దత్తటాక మలరారుటయు దాని సవిధమందు రజతశైలసమము
కనకశిఖరి గుడియుఁగట్టించి యద్దాన గౌరి నాగమోక్తగతిని నిలిపి, ౨౦౧

కం॥ ఆయమసామీప్యంబునఁ బాయనిపృథుభక్తితోడఁ బ్రభుపుత్రిక దా
కాయము శోషిలఁజేయుచుఁ జేయను మొదలిడిరొందపము క్షితిసురులారా! ౨౦౨

ఆ॥ అవ్విధమున దేవి నారాధనముఁజేయ నరిగెఁ బెద్దకాల మంతెకాని
అభిమతార్థసిద్ధి యారాచకన్నియ లేశమేని బడయలేకపోయె, ౨౦౩

కం॥ కన్నెతికమునన పెన్నెలు లన్నియు నరయందొడంగ, నాస్యము వళులన్
వన్నెదొలంగెను, శిర యాకన్నెకు పాకౌక్కరింపఁగడఁగ దదేమో, ౨౦౪

ఆ॥ అట్లు చాలకాల మరుగుటయును గౌరి తత్పరీక్ష సేయఁ దలఁచి యెడఁద
అమరనాథపత్ని యాకారముననచ్చి యిచ్చి దర్శనంబు నిట్టులనియె, ౨౦౫

చం॥ "వరము నొసంగెదం దనయ! వాంఛితమెయ్యదొ చెప్పవేగ, నీ
జరుపుతపంబునుండి మది సంతసమందిన దాన, నేను ద
త్సురపతిముద్దియన్ శచిని, దుర్గనుగూర్చి చేయుచుంటివీ
వురుతప, మాపె దీన మది నొందదు తృప్తి, శ్రమం బిఁకేటికిన్ ౨౦౬

కం॥ అనియిటువాక్రుచ్చుటయును జననాథతనూజ యామె చరణంబులకున్
బ్రణతుల నొనరిచి వెస నిట్లనియె మహావినయమునఁ గృతాంజలిపుటయై ౨౦౭

కం॥ "కోరను నీవలనను వర, మీరీతిన కోరఁబోను నితరదివౌకో
వారలవలననుగూడను, స్వారాజ్ఞీ! యేటికిట్లు పలికెను నాతోన్, ౨౦౮

కం॥ ముక్కంటి వెలఁదియానతి నక్కుంభీపాకనరకమం దుండుటకున్
గ్రక్కున జనియెదఁగానీ, యక్కట నీ వీవొసంగునట్టి దివంబున్, ౨౦౯

ఉ॥ ఏయమ యాది యంతమును నెవ్వరుఁగూడ నెఱుంగలేకయుం
డ్రేయమ బ్రహ్మవిష్ణుముఖు లీప్సితసిద్ధికి భక్తిమై భజిం
తేయమ స్త్రీలరూపమున నెల్లజగంబులు నిండియుండుఁదా
ఆయమయిచ్చుసద్వరము నర్థి గ్రహింతు శచీపురంధ్రిరో!" ౨౧౦

వ॥ అనినవిని యింద్రాణి యిట్లనియె, ౨౧౧

చ॥ "సురపతికేను బ్రాణసమఁ జూడు మదాజ్ఞ సురాసురాహి కి
న్నరముఖులెల్ల మస్తకమునన్ ధరియింతురు, మర్త్యవయ్య నీ
వరయుక నేనొసంగువర మక్కట లేదనుచుంటి కావునన్
శిరమును వజ్రఘాతమున ఛిన్నముఁజేయుదుఁ బో కుతాపసీ!" ౨౧౨

చ॥ అనవుడు ధైర్యమూని నృపునాత్మజ పల్కెఁ "సురాళికీవు స్వా
మినివన లేదు సంశయము, మిథ్య యొకింతయు లేదు కాని యీ
ఘనవిభవంబు నీకిడిన గౌరినె తోషితఁజేయుచుంటి, నే
నొనరిచియుండ నీ యెడల నో యమరేశ్వరి! తప్పొకింతయున్, ౨౧౩

కం॥ వినను నన్నుఁ దధార్థంగా నే మది నెంచితేని కల్యాణిరో! నీ
పూనిన కార్యము కాని, మ్మేనను సంసిద్ధురాల నే యయియుంటిన్, ౨౧౪

కం॥ మఱియొక విజ్ఞాపనమును జరిపెద నింద్రాణి! దాని శ్రద్ధను విని యా
తరువాత నీయెడందను వరమని తోఁచినది చేయు, వలదన రెవరున్, ౨౧౫

ఆ॥ నీకుఁగాదు, మఱియు నీ పెన్మిటికిఁ గాదు, నిన్ను మించు నితరనిర్జరులకుఁ
గాదు శక్య మంబ! గౌరిసచ్చరణంబు శరణమొందు నన్నుఁ జంపుటకును; ౨౧౬

ఆ॥ కావ ధామమునకు గ్రక్కునఁ జనుమింక, నిరపరాధ నేను నీదుపట్ల,
వ్యర్థముగను గోపపడకుము నామీఁద, మంచిమార్గమునను మనుదుఁగాన” ౨౧౭

శా॥ ఈమాడ్కిన్ శచి నీసడించి మనమం దెంతేని దుఃఖించుచున్
భూమీశాత్మజ యగ్గి మ్రగ్గుటకుఁగాఁ బో నభ్రమాతంగమే
తా మాఱన్ వృషభంబుగాను, శచియున్ దాక్షాయణీదేవియై
స్వామింగూడి తదూర్ధ్వభాగమున దివ్యస్ఫూర్తిఁ గానంబడెన్, ౨౧౮

ఆ॥ సుప్రసన్నవదనఁ జూచిచూచి తదార్యఁ బెక్కుదండములను బెట్టిపెట్టి
భక్తిపారవశ్యభరితయా విమకన్య తృప్తిసనఁగ సంస్తుతించుటయును; ౨౧౯

తే॥ గట్లరాయనిపట్టి యక్కటిక మొలయ “నెలమిఁ జెందితిఁ బుత్రికా! యేమివరము
కోరెదవొ కోరు” మన నానికూఁతురంత నిలను సాష్టాంగపడి భక్తి నిట్టులనియె,

మ॥ “పతిలాభార్థము చేయుచుంటిఁ దప మిట్ఠంగిన్ శివా! నేను, నీ
వతిసంతోషముతోడ నాకు వరమీయన్ వచ్చితీనాఁడు, కా
ని తలన్ నల్లని పెండ్రుకొక్కటియు నేనిన్ లేని యీయీడునన్
బతిచేకూరిన నేమిచేయవలె నంబా! చెప్పు నీవే దయన్ ౨౨౧

కం॥ కావున నీయాశ్రమమున నీవును నాతోడ సకలనీరజనయనా
భావము లుల్లసిలం దమి నావాసముచేయు” మనుడు నయ్యుమ యనియెన్, ౨౨౨

తే॥ “అటులె వసియింతు, నీచెర్వునందు మాఘసితతృతీయను స్నానంబు సేయుజనులు
కలుషనిర్ముక్తులై పుణ్యగరిమఁ జేసి సకలశ్రేయంబులను గాంచఁజాలియుంద్రు, ౨౨౩

కం॥ అవివాహిత యీ చెఱువున నవగాహనమాచరింప నతిరయమున నే
సువివాహితయై కోరినధవుకాఁగిటమంచు, మంచితనయులఁ గాంచున్” ౨౨౪

కం॥ అనియిట్లుపలికి యాయమతనువుఁ జెయివైచుటయును దత్క్షణమునె యా
వనము ధరియించి సుందరిగను మాటి మహర్షులార! కనఁ డీవింతన్, ౨౨౫

కం॥ తమ సన్నిధికింకరిఁగా నుమ యాయమ స్వీకరించి యొగిఁ జనెఁ గైలా
సమునకు, శర్మిష్ఠాతీర్థము నా నది మొదలు చెఱువు ధరఁ బేర్వడసెన్, ౨౨౬

వ॥ కావున ౨౨౭

ఆ॥ మానవులార! యచట మాఘశుక్లతృతీయ నధికనిష్ఠ జలకమాడనగును,
ఏతదస్మదుక్త మేనోవినాశక, మాయూరీప్సితప్రదాయకమును; ౨౨౮

కం॥ పర్వదినంబులయం దీయుర్వ్యాఖ్యానంబుఁ జదువు నుత్తమజనుఁడున్
గర్వితుఁడుగాక విని మొడి పూర్వాచారుఁడును భుక్తిముక్తులఁ బడయున్, ౨౨౯

[జాతకచర్యనుండి]

క॥ మొకమొఱక గఱుగు వైష్ణవుఁ డొకఁ డటఁ గన్పట్టె విద్యనొందఁగ వాకి
చ్ఛ కలిగె నేనియుఁ జామర్లకోటఁ జనుఁడచట వ్యాకరణలబ్ధి యగుట॥

క॥ ప్రతివాదిభయంకరమం కతిలకుఁ డతికాంతమూర్తి శాబ్దికుఁ డుద్య
న్మతి రాఘవార్యుఁ డట శిష్యతతికిఁ బాఠములు సెప్పు నవారతము తగఁ॥

... ...

తే॥ గీ॥ అట్టిమాధుకరవృత్తి నాశ్రయించి తనకు శిష్యుఁడు సహాధ్యాయిగాఁగఁ
జదివె నొకమూఁడుమాసముల్ శ్రద్ధ గలిగి భారవియు లఘుకౌముది పాఠములుగ॥

... ...

ఉ॥ భారవి మూఁడుసర్గలును వ్యాకరణమ్మున బంచసంధులిం
పారఁ బఠించునప్పటికి శక్తికిఁ బూర్వపువ్యాధి కొంత హె
చ్చె రసభంగమున్ గొలిపి యచ్చోటు వీడఁగఁజేసె నేరికే
నాకయ మేటిసంపద లనంతదురంతమహాంతరాయముల్

... ...

క॥ క్షణమును వృథ సేయక లక్షణసంగతులుఁ బురాణగాథలు దగ శి
క్షణ మాచరించు "క్షణశః కణశశ్చైవ" యని చెప్పఁగా వింటిమి కా।

తే॥గీ॥ ఇట్టు లొకమూఁడుమాసమ్ము లిటులుండి భారవి సమాప్తినొందించెఁ, బఠనసేయ
మొదలిడిరొ మాఘము లఘుకౌముదియుఁ గారకాంతము పఠించె, శాంతమ్మునందుమించె.

పైపద్యములవలన శ్రీబ్రహ్మయ్యశాస్త్రిలవారియొద్దకు వచ్చునప్పటికే వెంకటశాస్త్రికి లఘుకౌముదిలోఁ గారకాంతమయినదని స్ఫుటమగుచున్నది. తిరుపతిశాస్త్రికో? బ్రహ్మయ్యశాస్త్రిలవారియొద్దకు వచ్చునప్పటికి వ్యాకరణజ్ఞానము లవమును లేదుగాని వెంకటశాస్త్రితో సహాధ్యాయిత్వము ఘటించునప్పటికి మాత్రము సిద్ధాంతకౌముదిలో గారకాంతమువఱకుఁ గాకున్నను జాలవఱకయినది. అయినదంతయూ త్రిమేయయినను సంతకుమును పేశాస్త్రిలవారియొద్దనో సిద్ధాంతకౌముదిని బూర్తిగాఁ జదివివచ్చి బ్రహ్మయ్యశాస్త్రిలవారియొద్ద వ్యాఖ్యానములు చదువువిద్యార్థులపాఠమును విని ఆవ్యాఖ్యానపాఠము నావిద్యార్థులకు

నశ్రిమమ్ముగఁ జింతన చెప్పఁదగినంత సామర్థ్యము తిరుపతిశాస్త్రికి వెంకటశాస్త్రితోఁ గలియునప్పటికే యలవడినదని చదువరు లరయుదురు గాక. తిరుపతిశాస్త్రి వెంకటశాస్త్రికన్న నైదుమాసములకుమున్ను గురుసన్నిధిని జేరెను. తిరుపతిశాస్త్రి ప్రవేశించిన పదునేనుదినములకే వెంకటశాస్త్రి గురుసన్నిధికి బయలుదేరెనుగాని అపు డమ్మహామహుని సందర్శనభాగ్యముతప్పఁ దత్సన్నిధిని విద్యాభ్యాసమునకుఁ బ్రారంభము మాత్రము కాలేదు. ఇందులకుఁ గారణ మింతకుము న్నుదాహరించిన పద్యములోని "అక్షివ్యాధియే." ఈక్రిందిపద్యము లాయీసందర్భమును దెలుపఁగలవు.

[జాతకచర్యనుండి]

తే॥ గీ॥ అట్టులొక్కపక్ష మయ్యాత్రి ననుభవించి యరిదియియ్యది శమియించు టని తలంచి
యాత్మ నిశ్చల మొనరించి యతివిరక్తిగాంచి విద్యాభ్యసనమునఁ గాంక్ష విడచి॥

కం॥ ఒకకన్ను వోయినను వేఱొకకంటన్ జూడవచ్చు నొకకన్నుతే
క కడుఁగ వందురుగ్రుడ్డిగతికిఁ దుల్యము కాదె జడుగతియుఁ దలపోయఁగ॥

తే॥ గీ॥ అనుచుఁ దనపిన్నమత్తాత యగునృసింహకవివరుఁడు లిఖియించినగ్రంథములను
వెదకి సిద్ధాంతకౌముది వెలికిఁదీసి విద్యకై యొటకేనియు వెడల నెంచి॥

శా॥ కాశీపండితుఁడై కృపాళుఁడయి ప్రఖ్యాతిప్రభాపూర్ణుఁడై
యాశీర్వాదముమాత్రి శిష్యులను విద్యావంతులన్ జేయు మేల్
వైశద్యమ్మునఁ బొల్చుచర్లకుల జున్ బ్రహ్మయ్యశాస్త్రిన్ గళా
రాశిన్ శ్రీకడియొద్దవాసు గురుఁ జేరంబోదు విద్యార్థినై॥

తే॥గీ సంతతాన్నప్రదాత యాశాస్త్రనేత కాశికాపట్టణమునుండి కదలి దేశ
మునకు నింతకుమున్న వచ్చెనని వింటి ననుచుఁ జనె నమ్మహాత్ముని సరయుపొంటె-

క॥ ఒకకంటఁ జూచుచును వేఱొక కంటికి గుడ్డ కట్టి యూరు విడిచి మి
న్నక యేగఁ దొడఁగెఁ గను వారికిఁ దాఁ గవియగుట తెల్పురీతివతఁడొగిన్

తే॥గీ॥ అచటి కేగితి వేని యీవ్యాధికుదురు నిపుడు చదివికొనంగ నీవేగుటుడుగు
మనుడు మంచిది యని తనయాది వాస మైనకంకణపురమున కరుగునంత॥

తే॥గీ॥ "వెదకఁ బోవుతీవ" యనెడివిధము దోఁప నచటఁ గన్పట్టె శిష్యసంఘాన్వితుండు
బ్రహ్మవిద్యద్వరుండు శుభప్రదుండు శాంతిగుణభూషణుండు విస్తారయశుఁడు॥

పైపద్యములవలన వెంకటశాస్త్రి తిరుపతిశాస్త్రి ప్రవేశించినకాలఁది కాలముల్లోనే గురుసన్నిధికిఁ దనకంతకుఁ గొంతకాలమునుండి కడుంగడుఁ బీడగా నున్న నేత్రరోగమును లెక్కింపక యాకన్నుపోవుట కేనియు నొప్పికొని బయలుదేరి పోవుచుండఁగాఁ ద్రోవలో నెవరో నేత్రరోగచికిత్సకుఁ డున్నయూరిని జెప్పిరనియు దానిమీఁదమరల బుద్ధిదిరిగి ఆగ్రామము వెళ్లఁ దలఁచి తన పితృపితామహనివాసమగు కడియము గ్రామమునకు వెళ్లె ననియు నప్పట్టున నెక్కడికో చనుచు నాఁడటకు వచ్చియున్న శ్రీశాస్త్రిలవారి దర్శనభాగ్యము లభించె ననియుఁ దెలియుటయే కాక శాస్త్రిలవారిగ్రామము, ఆంధ్రపత్రికలో వ్రాసిన కడియముకాక తాడేపల్లిగూడెమునకు సమీపముననున్న కడియెద్ద యనుచిన్నపల్లె యనియు, కడియము వెంకటశాస్త్రి తలిదండ్రులకు వెంకటశాస్త్రి జనించునప్పటి నివాసగ్రామ మనియుఁ దెలియుటయే కాక వెంకటశాస్త్రికి శ్రీశాస్త్రిలవారిదర్శనభాగ్య మబ్బుటకుఁ జాలపూర్వమే కవితాప్రవేశము కలదనియు విస్పష్టమగుచున్నది. ఇంతియకాక తిరుపతిశాస్త్రివంశవర్ణనాపద్యములవలన నతనిపూర్వు లెల్లరు వేదవిద్యానిష్ణాతులనికూడ మీకిదివఱకే యవగతమై యున్నది. వెంకటశాస్త్రిపూర్వులోఁ గవితాశౌండులను నంశము—

సీ॥ పెద్దకవీంద్రుఁడై పేరుచెందినవాఁడు పిన్నముత్తాత నర్సన్న గారు॥

అను దేవీభాగవత ప్రథమస్కంధగత సీసపాదమువలననేమి దాని యనంతరమునందలి—

ఉ॥ అనఘుండై మదనాభిరామనృపకన్యాచిత్రచారిత్రమున్
జవనత్యమ్మగు వేంకటేశ్వరవిలాసమ్మున్ దగన్ జెప్పి రా
మున కర్పించి పరమ్ముఁగన్న మహితున్ ముమ్మాటికిన్ గొల్తు నా
పినముత్తాత నగణ్యపుణ్యవిభవాబ్ధి న్నారసింహాఖ్యునిన్॥

అను నీపద్యమువలన నేమి స్ఫుటముగా నవగత మగుచున్నది. అగుచోఁ గవిత్వవేదములకుఁ బరస్పరవైర మనులోకానుభవమువలన నేమి—

" దూరాత్సంకుచితేవ గచ్ఛతి పుర శ్శుండాలవ చ్ఛాందసమ్"

అనుచోరపంచాశత్తులోని శ్లోకపాదమువలననేమి వీరిరువుర కును స్నేహ మింతదృఢముగా నెట్లు సంఘటించినదో? యని పలువు రకు శంక కలుగ వచ్చును. కాని సుమారు 5, 6 ఆమడల దూర మున వేఱువేఱు శాఖలలో జనించిన వీరి పేరులకు సహజమైన చక్కని సంబంధము గలిగించిన భగవంతుని యఘటనఘటనాపటిష్ఠ తకు దుర్ఘట మేదియు నుండదు గాన బ్రకృత మవధరింపుఁడు.

[జాతకచర్యనుండి]

తే॥ గీ॥ అతఁడు దివాకరాన్వయ శేఖరోచి ఈతఁడో? చెళ్ళపిళ్ళవిఖ్యాతకులుఁడు
తిరుపతి యతండు వేంకటేశ్వరుఁడితండు వయసుబుద్ధియు నొక్కటై వఱలుచుండు॥

ఈపద్యమునందలి వయోవిషయక తౌల్యము కొంతవిచారింప వలసియున్నది. ఎపుడేని వయోవిషయప్రసక్తి వచ్చినప్పుడు మేము మాజననవత్సర మొక్కటియే యనియు మాసముమాత్ర మొకరిది శ్రావణమును వేఱొకరిది ఫాల్గునమును నగుటచేత నిరువురలోఁ దిరుపతి శాస్త్రికన్న వేంకట శాస్త్రి యేడుమాసములు మాత్రము పెద్దయనియు ననుకొనుచుండువారము. మావయస్సు నుగూర్చి మమ్మెవ్వ రడిగినను మేమీమాత్రము భేదమునే చెప్పుచుండు వారము. ఈచరిత్ర వ్రాయుచు సవిమర్శముగా జాతకము పరిశీలింపఁగాఁ దిరుపతిశాస్త్రి జననము ప్రజోత్పత్తి వత్సరమున నని స్థిరపడినది. వెంకట శాస్త్రిజననవత్సరము ప్రమోదూతయగుటచేఁదిరుపతిశాస్త్రికన్న వెంకట శాస్త్రి యేడుమాసములే కాక మఱియొకవత్సరముగూడఁ బెద్దయనుట ధ్రువము. తిరుపతిశాస్త్రిమరణపర్యంతమును ఈనిర్ణయము మాలో నెవ రికిని గలుగనేలేదు. కావుననే నలువదితొమ్మిదివత్సరములు నిండుచుండఁగా మరణించుచున్నతిరుపతిశాస్త్రి యిఁక నొకజాములో మరణమగు నను పట్టున లిఖయించినపద్యమున నిటులున్నది.

మ॥ జననం బె త్తినదాదిగా నెఱుఁగ నేఁబాద్యంబు యామృద్ధయా
జనితారోగ్యకరంబు శప్రతిభ పంచాశాబ్దమేగంగ నే
చనుదెంచెన్ జనుదెంచె నేఁటికి మహోన్నంబైన మేహాంబు దీ
నినిబాపంగల దేవుఁ డెవ్వఁడిఁకఁ దండ్రీ సూర్యనారాయణా॥

నోటితోఁ జెప్పి యితరులచే వ్రాయించుటకు వీలు లేక కదా పైపద్యమును దిరుపతిశాస్త్రిస్వహస్తముతో లిఖంచినాఁడు. ఈదృశావస్థలో "ఈషద్వైషమ్య మవివక్షితం" అను తెలుఁగున సమాధానపఱచుకోఁ గూడదా? అందు రేమో అదియును సత్యమే కాని నాయనుభవమున నట్టి సమయమందే కాక యెట్టిపట్టునను నితఁ డిట్టి కాకదంతపరీక్షలలోఁ గాలువెట్టి బుద్ధికి శ్రమమును గలుగఁ జేసికొనక ముఖ్యావసరములయందే బుద్ధిని వినియోగించు వాఁడని యెఱుఁగుదును. ఈయంశము నిఁకవిస్తరింపక మరణసమయమున కితని వయస్సు 45 వత్సరములని వ్రాసినయాంధ్రపత్రికయు, నేఁబదియని వ్రాసినయితనిపద్యమును గతానుగతికముగా నేనితనింగూర్చి రాజమండ్రి సభలో,

ఉ॥ ఏఁబది దాఁటె నా కతని కేఁబది కింక నెలల్ గొఱంతనాల్గు॥

అని నుడివిన ప్రమాదమును సవరించికొని 49 వత్సరములకు నాల్గు మాసములు కొఱఁతయుండఁగా నితఁడు స్వర్గ మలంకరించె నని చదువరు లరయుదురుగాక మఱియు నీయవస్సందర్భములోని—

"బుద్ధియు నొక్కఁడై వఱలుచుండు"

అనునేకత్వమునఁగూడ నిట్టిభేదమునే తెలుపవలసియున్నది. తిరుపతిశాస్త్రికన్న వెంకటశాస్త్రి వయస్సున నెంత పెద్దయో వెంకటశాస్త్రి కన్నఁ దిరుపతిశాస్త్రి బుద్ధిలో నంత పెద్దయని లోకము విశ్వసించుఁగాక అగుచో బాలరామాయణనాటకపీఠికలో—

"అనేకములగు శతలేఖినీకవిత్వతంత్రములు చెప్ప గ్రంథమ్ములాతని సహాయముననే గావించి"

అని యీయసహాయశూరున కేలవ్రాయవలసివచ్చె నందురా? అది కృతజ్ఞతాసూచకమగు వ్రాఁత యని కాని యహంకారనిరాసక మగు వ్రాఁత యని కాని మీరు సమాధానము చెప్పికోవచ్చును. ఇంతమాత్ర మున పైశంక శాంతాకాంక్షమైనను గీరతములోని యీపద్యము మరల బాధకమగును—

చ॥ తిరుపతిచేత వచ్చెనో యతిప్రతిభామహిమమ్ము వేంకటే
శ్వరునకు, వేంకటేశ్వరునివల్లనె చెందెనో యామహత్త్వముల్
తిరుపతి, తద్వివేకము నిలింపులుసైత మెఱుంగరింతకున్
దిరుపతివేంకటేశ్వరులకేఁడున శాకవు లందనేర్తురే॥

ఈపద్యమున నెవరెవరివలనఁ బ్రశస్తిచెందినదియు దేవతలకేని గుఱితింపరాదని వ్రాసినవాఁ డక్కడనట్లు స్ఫుటముగా వెంకటశాస్త్రి సహాయమును గొనియాడుట వినయసూచకమనుకొన్నను ననుకో వచ్చును గాని చరిత్రమువ్రాయునపుడు నిజము తెలుపుట యుక్తము గాన తత్త్వమును విన్నుఁడు. బుద్ధికి రెండుశక్తులు గలవు. అందొకటి గ్రహణశక్తి రెండవది ధారణాశక్తి; గ్రహణశక్తిలోఁ దిరుపతికి వెంక టేశ్వరుఁడించుకలొచ్చు కావుననే గురువుగారు శాస్త్రాధ్యయన కాలములోఁ దిరుపతిశాస్త్రి నెక్కుడు మెచ్చుకొనువారు. ధారణాశక్తిలోనో వెంకటేశ్వరునికిఁ దిరుపతి యించుక లొచ్చు. వీరలిరువురకుఁ బ్రధానవిద్యయగు శతావధానమున కీధారణయేముఖ్య మగుటచే వెంకటశాస్త్రి నతఁడు కొనియాడవలసివచ్చె ననునది యిందలి రహస్యము. ఈతారతమ్యము వెంకటశాస్త్రి ప్రత్యేకించి నిర్వహించిన నూజివీటి సంపూర్ణ శతావధానకాలమువలనే కాని యటుపిమ్మటఁ గాదని మెఱుఁగఁదగు. అంతటినుండి బందరుప్రవేశించి సర్వకాలసర్వా

గస్థలయందును గ్రంథరచనయందును స్కూలుటీచరీయందును బుద్ధికి విశేషపరిశ్రమము నిడుటచే వెంకటశాస్త్రి బుద్ధిబలముకొంత తగ్గిపోయిన దనియు, తిరుపతిశాస్త్రికో? ఆమరణమును నొకతీవిధమున నించుమించు బుద్ధిబలము నిలిచి యుండె ననియు ఈహేతువుచేతనే యిటీవలియవధానములన్నియుఁ దిరుపతిశాస్త్రియే నిర్వహించుచు వచ్చెననియు నెఱుఁగఁ దగు. ఈయంశమున కీక్రిందిపద్యము లుపోద్బలకములు—

(లక్ష్మీనరసాపురపు శతావధానమునుండి)

చ॥ జ్వరపడియున్న హేతువున సాయము నీకొసరింపఁజాల నో
తిరుపతిశాస్త్రి! నీకు నలదేవి పరాంబిక యుండ వేంకటే
శ్వరుఁ డొసరించుసాయ మొకబ్రాఁతియె నీవు దలంచినన్ ధరా
ధరములు పిండిపిండియగు ధారుణి క్రుంగు నభం బభంబగున్॥

చ॥ గురుపదపద్మభక్తి సమకూరనివాఁడవు గావు దైవతా
దరమువహింప మానవు కృతజ్ఞత కాకరమై కృతఘ్నతా
భరతిమిరోపమర్దనదివాకరమూర్తివినై చెలంగునీ
యురవడి కెవ్వరడ్డు? కవితోయధునీపతివోయి శ్రీపతీ॥

ఉ॥ పూనుము కార్యభారమును పూన "సదర్శనం" మన్న దేవకీ
సూనుకథావిధానమును జూపుము లాత్తల సంస్మరింప నే
మానముఁ బూని నీశుభసమగ్రతకై జపియించుచుందు నీ
పై నొకచూపుఁ దక్కుసభపై నొకచూపునుగా మెలంగుదున్

ఇది యిటులుంచి తిరుపతివెంకటేశ్వరులు గురుసన్నిధిని గలిసిన విధానమును బ్రస్తావింతము— కడియము గ్రామములో బ్రహ్మయ్య శాస్త్రులవారిని దర్శించిన వెంకటశాస్త్రి—

[జాతకచర్యనుండి]

క॥ మీయొద్దఁ జదివికొనుటకు నైయేఁ జనుదెంచుచుంటి నస్మదదృష్ట
శ్రీయెట్టిదొ దారినె భవదీయమ్ముగుదర్శనమ్ము దీర్చె గడునమున్॥

క॥ అనవుడు ముఖ్యమ్ముగ రమ్మనియును నీకీడుజోడునై తిరుపతినా
జనువిద్యార్థి యొకఁడు మున్నె కొమ్మది మొదలువెట్టెననియు వచించెన్॥

గురువుగా రట్లుసెలవిచ్చునప్పటికిఁ దిరుపతిశాస్త్రి వారిసన్నిధిని లేఁడు. కౌముది మొదలిడి కొన్నివారములుమాత్రము చదివి యేయనధ్యాయపుమిషచేతనో స్వగ్రామమునకు వెళ్ళియుండుననియు నప్పుడు శ్రీశాస్త్రులవారు కిర్లమపూడిసంస్థానవార్షికమునకై ప్రయాణమొనర్చిరనియు, ప్రయాణసమయమునకుఁ దిరుపతిశాస్త్రి గురునికటమునకు రానిహేతువున నింతవఱ కింకను దిరుపతివెంకటేశ్వరులు కలియనే లేదనియు వెంకటశాస్త్రికిఁ దిరుపతినామము దప్పఁ దిరుపతిశాస్త్రికి వెంకటేశ్వరునినామశ్రవణముకూడ నింతవఱకుఁ దటస్థింపనే లేదనియు మనమున నిడికొని యనంతరకథావిధాన మాలింపుఁడు. వెంకటశాస్త్రి చింతపల్లిగ్రామమున నేత్రవైద్యము చేయించికొనుచుఁ గొన్నిమాసము లుండి——

(జాతకచర్యనుండి)

ఉ॥ అంతట నేత్రరోగ మది యంజనపాటవహేతుకమ్ముగా
శాంతి వహించెఁ బిమ్మట విసర్గదనయూరికి నేగి జాల మా
వంతయు నేనిఁ జేయక కళాభ్యసనాదరుఁడై కడెద్ద ని
శ్చింతగ నేగి బ్రహ్మగురుశేఖరుఁజేరి తదీయసన్నిధిన్॥

తే॥ గీ॥ చదువుబాలురయందెల్లఁ జటులబుద్ధిశాలియగు వల్లతిరుపతిశాస్త్రి తనకుఁ
దగినసహపాఠిగాఁగ శ్రద్ధయును బుద్ధి కలిగి కౌముదిఁ జదువ మొదలిడె నచట॥

క॥ ఘనుఁడైనయమ్మహాత్ముని ననయము సేవించుచును మహామైత్రి యొసం
గను నిర్వురు వ్యాకరణమ్మును జదివిరి మిగుల బుద్ధి పొంపిరివోవన్॥

చదువరులారా! ఇప్పటికిఁ దిరుపతివేంకటేశ్వరు లిరువురును గలిసిరి. కాని యింకను వీరిపేరులు కలియవలసిన యావశ్యకత కలుగ లేదు. వీరిరువురును నించుమించు సమానబుద్ధిమత్తకలవారగుటచే బరస్పరస్పర్థతో విద్యావిషయమునఁ బోరాడుచుండుటయే తటస్థించుచు వచ్చెడిది. అట్లు పోరాడుచున్నను సహపాఠులగుకతనఁ బరస్పరవిద్యావిశేషములు - పరస్పరమును సంక్రమించి కొంతకాలమునకు నన్నిమొదలను దుల్యులైరి. వీరిలో వీరికి గురుత్వమును నిర్ణయింపవలసివచ్చినచో

* సోమనాథోత్పత్తి *

శా॥ ఇంకన్ సోమునిచే స్వయంకృతము సోమేశాఖ్యలింగంబు పు
ణ్యాంకంబొప్పఁ ద్రిలోకవిశ్రుతము దా నచ్చోట, నద్దాని స
త్సంకల్పంబుగ సోమవాసరము పూజన్ జేయు నొక్కండు ని
ర్విఘ్నుండౌటయె కాక సర్వసుజలం బాయున్ జనుం డిష్టమిన్, ౨౩౦

మ॥ క్షయమే పోయెడి, లెక్కయేమి యిఁకఁ గుష్ఠవ్యాధి, కాఁబట్టి యా
మయసంపీడితు లాస్థలంబుఁ జని నేమంబొప్పఁ దల్లింగమున్
స్వయమర్చింపఁగ నౌను, సోముఁడును బూర్వంబందుఁ బొందుఁగ్రిందటుల్
క్షయరోగంబును బాసి యేతదుపలింగంబున్ సమర్చించుటన్ ౨౩౧

మ॥ అనినన్ భూసుర "లోషధీశుఁడుగదా యాసోముఁ, డెబ్భంగి నా
యనమేనన్ క్షయ మంకురించె? నెటు తద్వ్యాధిక్షయంబయ్యెఁ? బాం
ద్యునిచారిత్రము కీదృశంబు? మఱి యెందుండుం దదుర్వామయుం?"
డనిప్రశ్నింపగ సూతసూతి స్వగురున్ ధ్యానించి తా నిట్లనెన్, ౨౩౨

కం॥ నత్రిసంజ్ఞ విప్రులచే క్షితిఁ గీర్తింపఁబడుచుఁ జెలువారెడి యా
దక్షాత్మజల సురూపల బుక్షాధీశుం డిరువదియేడ్వురఁ గూడన్ ౨౩౩

కం॥ దేవాగ్నిగురులసన్నిధిఁ గావలెనని పెండ్లియాడి క్రమముగ రోహి
ణ్యావిష్టచిత్తుఁడగుచుం బోవిడిచె నతండు తక్కుఁ బూవుంబోండ్లన్, ౨౩౪

మ॥ పవలున్ రేయియు నాపెతోన యటు లప్పద్మారి క్రీడింపుడున్
బువ్విల్కాని కడింది రాయిడికిఁ దత్ఫుల్లారవిందాననా
నివహం బశ్రుపరిప్లుతాంగముగఁ దన్ద్రిన్ డాయఁగాఁబోయి శో
కవిరావంబునఁ బూసగ్రుచ్చినటు వక్కాణించి రాత్తస్థితిన్, ౨౩౫

కం॥ "మమ్ములనందఱ నన్యాయమ్ముగఁ గొనిపోయి కుంతకర్పించితి, రే
ద్రిష్టపతిర్షైయుండిన యాతమ్ములపగవాఁడు మమ్ముఁ దానెటు వలచున్? ౨౩౬

కం॥ బుతుకాలమ్ములనేనియుఁ బతితో రతమెఱుఁగనట్టి పాపిష్ఠలమై
బ్రతుకుచునుండిన మా కతిహితమగు నగ్నిప్రవేశమే యిటుపైనన్" ౨౩౭

క॥ అనియిటు శోకించుటయును గనుఁగొని దక్షుండు మనమున కలఁచినయటు కాఁ
గన కలనుండఁబడికొని చనియె నిశానాథుకడకుఁ, జని యిట్లనియెన్, ౨౩౮

క॥ "ఏమిపనియిది దురాగల! నీమీఁదను తాయిచనత, నిందితచరితా!
కామాతురల విడనాడితి, నీమొగముం జూడఁదగునె? నీతివిహీనా! ౨౩౯

తే॥ ఋతుదినంబులఁగూడ నాసుతలతోడ నొంటిమై లీల మాటాడకుంటిరంట,
నీకుఁదెలియకయున్నను నీతిపథము నొరు లింకేరనియును జెప్పకుండిరొక్కొ,

భుజంగప్రయాతము॥ ఋతుస్నాతయౌ భార్య రేతఃప్రపూర్యన్
రతిం దేల్పనొ గేస్తు రాత్రిన్ సులీలన్,
మతిభ్రష్టతన్ భిన్నమర్యాదుఁడైన
న్నరభ్రూణహత్యాఘనాఘుండగుం దాన్." ౨౪౧

ఉ॥ ఇవ్విధి రాత్రివాక్యముల నగ్రతపోనిధి పెల్లుగ్రక్కుచున్
రవ్వయొనర్చుచుండుటయు రాజవమానభరప్రవృద్ధమా
నవ్యగఁ గ్రిందఁజూచుచును నీవడి వమ్మునరింపఁ బొమ్మటం
చవ్విడి నివ్విధంబునను నాచెలిఁ బాఘుకానెన్ వినమ్రతన్, ౨౪౨

తే॥ మామమాటకు బద్ధుఁడౌ మాడ్కిఁ జంద్రమామ యటులఁ బల్కుటయు హృష్టమనసుఁడగుచు
నాత్మజాతల నల్లున కప్పగించి చనియె వీడ్కొని దక్షుండు స్వగృహమునకు, ౨౪౩

ఉ॥ ఇందుఁడు పూర్వపద్ధతి నొకింతయు మాఱక యొక్క రోహిణీ
సుందరితోడ కూటములఁ జొక్కుచు రేబవలున్ జరింప న
య్యిందుసమానచారుముఖు లిర్వదియార్గురు పెండియుం గడు
న్నొందరు చక్రపూర్ణనయనంబులతోడను దండ్రిమ్రోలకున్ ౨౪౪

కం॥ చనియిట్లని, "రోనాయన! విను మాదౌర్భాగ్యవిధము, విధు దువ్వకము న్,
గనుఁగొంటిమె జగతిని మా కెనయగు వనజాక్షు లెచట నేనియు నుండన్, ౨౪౫

చ॥ శ్రమమున కంతమూరమును జయ్యనవచ్చితి, వగ్రకీర్తి న్యా
య్యములను బోధచేసితివి, యంతయు వ్యర్థమ యయ్యెఁ దండ్రి! యా
సమయముఁబట్టి నీయెదుర సత్యముపల్కి దలఁపించెఁగాని యా
శ్రమస్మృతి పీడఁ డించుకయుఁ గల్వలరాయఁ డిఁకేమియుండెడిన్, ౨౪౬

ఉ॥ మా మొగమైనిచూడ కవమానముగూర్చు చజస్రమున్ మహా
కాముకుఁడై యతండు తమకంబున రోహిణి పక్కఁబండ నిం
కేమనియుందు మంద, రెటు లీయవమానము సైతు,మాజ్ఞయు
న్నేమిటి కింక మొండిబ్రదు, కిట్లొ త్యజింతుము మేము ప్రాణముల్. ౨౪౭

కం॥ ఇటులన్ వాక్ప్రచ్యుటయును బెటపెట దంతములు గీటి పరపర నత్యా
ర్భటి నటకొఁబోయి దక్షుఁడు చటులభ్రూకుటి ఘటించి శశి కిట్లనియెన్ ౨౪౮

ఆ॥ ధర్మజ్ఞయుక్తమగుచుఁ దగియున్న నామాటఁ జెవినిబెట్టవైతి నీ కుశీల!
అతిఘోరమౌ క్షయవ్యాధి నినుఁబట్టి గ్రసనసేయుఁ బొమ్మిఁకం గ్రశింప. ౨౪౯
కం॥ అనియిటు శపించి దక్షుఁడు చనియె నిజావాసమునకు, శశలాంఛనుఁ డ
ల్లన ఘనయక్ష్మమయమున దినదినముఁ గృశించుటయును దిగులునకిరవై, ౨౫౦
చం॥ స్మరపరిచర్యసల్పుటకు శక్తుఁడుగాక త్యజించి రోహిణిన్
ధరమగు యత్నముం గురుసపంగల వైద్యుల నడ్గుచున్ మహ
త్తరమగు నౌషధమ్ములను దా విభుజింపుచు బ్రహ్మచర్యమున్
జరుపుచు దేశమంతయును సంచరణంబొనరించె నెంతయున్ ౨౫౧
ఉ॥ కాని ఫలం బొకింతయును గానఁగరాకయ దక్షశాపమూ
లావను నాఁడునాఁటికిఁ గళల్ క్షయించుటయున్ విరాగమున్
బూని సుతీర్థసేవనము ముఖ్యము గాఁగొని చేయు వైద్యముల్
మాని చరించు చుత్తమతమంబుఁ బ్రభాసముఁ జేరనొక్కఁడున్. ౨౫౨
ఉ॥ చేరి కృతాభిషేకుఁడయి శీఘ్రము వేలోకతీర్థరాజమున్
గూరిచి పైనమాటయును ఘోరతపంబును జేయుచున్ నిరా
హారతనున్న రోమశమహామునిఁ భూతదయాపరీతుఁ డా
చేరువఁ గానఁగాఁబడియె శీతమయూఖునకుం దటుక్కునన్, ౨౫౩
వ॥ అంత నిశానాథుం డమ్మునినాథునకుం గేలుమోడ్చి క్షయవ్యాధిమూలంబగు
నిర్వేదంబున నచ్చెస్స్వరంబుతో నిట్లనియె॥ ౨౫౪
ఆ॥ క్షయ ప్రభావమునను సగమైతి విశేషింద్రి యుగ్రమగుచికిత్స నాచరింపు
చిన్న వైద్యులెల్లఁ గడువులోఁ దలదూర్చి యడుగుకొంటిఁ, దీంటి నౌషధముల. ౨౫౫
కం॥ బహువిధముల క్షీణించుచు గహివీడి వసించుచుంటి రక్షింపుము నన్
మహనీయ! శరణుఁజొచ్చితి రహితపాపిణుండవగుదు రక్షింపవిభో ౨౫౬
వ॥ అనవిని రోమశుఁడిట్లనియె. ౨౫౭
కం॥ ఇతరులొసంగినశాపమె వితథముగా, దందు లోకవిశ్రుతుఁడు ప్రజా
పతి దక్షుఁ, డతనిశాపము వితిసేయఁగ నెవరివశమె వివరింపు మిఁకన్, ౨౫౮
తే॥ కాని యఘటనఘటనఘటకుండు గట్టువిల్తుఁ, డతని కారానిదని యొక్కఁడైన నుండ,
దటుగావున సేవింపు మమ్మహేశు, క్షయ క్షయంబునుఁ జెందు నిస్సంశయముగ॥
చం॥ అనుటయుఁ దత్ప్రభాసమున నర్వదియెన్మిది క్షేత్రసీమలం
దునను స్వనామచిహ్నయుత ధూర్జటిలింగములం బ్రతిష్ఠితం

బొనరించి భక్తియుక్తముగ నోషధినాథుఁడు పూజచేసినన్
దనికి మహేశ్వరుండు వెస దర్శనమిచ్చెఁ దదబ్జవైరికిన్ ౨౬౦

తే॥ అంత సంతుష్టహృదయుండై యాసుధాంశుఁ డున్న సంగతియంతయు విన్నవింప
దక్షురావించి తత్క్షణ మతఁడు వాహుఁ డెంతయును సాదరంబున నిట్టులనియె, ౨౬౧

తే॥ ఈతఁ డల్లుఁడటంచైన యెంచకీవు శాపమిచ్చితి వియ్యది చనునటయ్య!
కృతమునకు నేల వగవంగ నింకనైన మనుపు మాతని నామాటవిని రయంబు॥ ౨౬౨

వ॥ అనినవిని దక్షుండిట్లనియె, ౨౬౩

ఆ॥ అస్మదుక్తవాక్య మతిభర్త్స్యమైనను నదిపఁజూడఁ డీపాపిణష్టబుద్ధి,
మును మదుక్తరీతిఁ జన నొప్పుకొనియును మాటదప్పె దుష్టమార్గుఁడగుచు, ౨౬౪

కం॥ అదికారణముగఁ గ్రోధం బొదవుటయును నేను శాపమొసఁగితి, సుతలన్
సదయత నేలకపోయినపిదప నిఁకెట్లుమీఁదఁ బ్రేమములుండున్? ౨౬౫

ఆ॥ నవ్విటాలకైన నానోటిమీఁదుగా వచ్చితమాడియెటులఁగ నఘము పెరుఁగ,
ఇట్టిచో నికట్టు లిచ్చినశాపంబు క్రిమ్మఱింతు గరళకంఠ! చెపుము॥ ౨౬౬

వ॥ అనవుడు దేవదేవుండు ౨౬౭

తే॥ ఏను వచియించితిని గాన నింక నీను సుతల నందఱ నొకరీతిఁ జూచు నితఁడు,
గాన నితఁడు క్షీణించి కడమపక్షు వృద్ధిఁబొందుని, భవమ క్తి బుతము గుత॥

చం॥ అనుటయు దక్షుఁ డట్లనుచు నాత్మనికేతనమున్ గుఱించి చ
య్యనఁ జనియెన్, గిరీశుఁ డపు డబ్జుఁ గనుంగొని వెండియున్ «భవ
న్మనమున నున్న కోర్కులను మానక యిచ్చెదఁ గోరుకొ» మ్మన
న్వినమితమూర్ధుఁడౌచు రజనీపతి దోసిలి యొగ్గి యిట్లనున్, ౨౬౯

ఆ॥ «తుష్టిఁ జెందితేని, యిష్టమ్ము లిడెదేని, భువనహితము జరుపఁబూనెదేని,
ఏను నిలిపియున్న యెల్లలింగములలో నెల్లకాలముండ నిచ్చగింపు» ౨౭౦

చ॥ అనవుడు «సోమవారములయందు నమాత్రికు వచ్చి నీవుని
ల్పిన లసదష్టపష్టితమలింగములందు వసించుమందు» న
చనుచు నదృశ్యుఁ డయ్యె శివుఁ, డమ్మహనీయ మునివాక్యమున్ సుజ
మనమున సంస్మరించు చనుమానము దక్కి హిమాంశుఁ డంతటన్ ౨౭౧

కం॥ దక్షునిబిడ్డల నందఱ వీక్షణ ముండెన్ నొక విధమున, నిట్టుల్
సుక్షేత్రంబున వెలసిరి యాక్షితి సోమేశ్వరులు మహీసురులారా! ౨౭౨

తే॥ "వసుమతీనాథ! నిన్నొకవాక్యమడుగఁ దొందరించెడు డెందంబు లందతికిని,
గాన నయ్యది గోప్యంబుగాకయున్న నడుపుమీ ప్రొద్దొకించుక నడవఁగలదు ౨౮౧
కం॥ ప్రతిమాసము శుక్లాష్టమి నతిదూరమునుండి యిచటి కరుదెంతువు, స
మ్మతితో భగవతివలగొని కుతుకంబునఁబోయె, దేమిగొప్పయె దీనన్? ౨౮౨
తే॥ అలఘు పూజాపురస్కారములును లేవు, స్నానసంధ్యాది నియమము ల్సరిగ లేవు,
బిరబిరను దేవిగుడిచుట్టు తిరిగి, పడయు ఫల మదెట్టిదో తెలియంగఁ బలుకవయ్య"
వ॥ అనియిట్లు ప్రశ్నించుటయు మహీరమణుండిట్లనియె, ౨౮౪
కం॥ "మీమాటలయం దసృతం బేమాత్రము లేదు, గోప్యమేమైయైనను న
న్నీమాడ్కి నడుగు మీకది యేమనిదాతును? వచింతు నేఁకవినుఁ డార్యుల్! ౨౮౫
ఆ॥ ఏను జిలుకనగుచు నిటఁ దొలిబామునం గాలివెనుక గూడుగట్టుకొంటి,
పొద్దు వొడువఁ గ్రుంకఁ బోవుచు వచ్చుచుం బెద్దకాల మందుఁ బ్రీతినుంటి,
ఆ॥ అట్లు రానుబోను యాదృచ్ఛికముగఁ బ్రదక్షిణము ఘటిల్లెఁ దమ్మహోళి,
కంతఁ గొంతపడికి నచ్చోటనె మృతి యొలసె నాకుఁ బుణ్యయోగులార! ౨౮౭
తే॥ తత్ప్రదక్షిణమహిమచేతను మహీశ్వరుండనై పుట్టి జాతిస్మరుండనైతి,
ఈకతంబున బహుదూర మేగుదెంచి చేతు నీదేవతకుఁ బ్రదక్షిణము లిట్లు - ౨౮౮
ఆ॥ "ప్రాగ్భవంబునందు భక్తివిరహిత గూటనుంచు మేఁతకొఱకునైన
రాకపోకలందు రచియించినాఁడ దేవికిఁ బ్రదక్షిణములు విప్రులార! ౨౮౯
ఉ॥ దానను రాజనైతిఁ, బ్రకృతంబుననో బహుభక్తిపూర్వకం
బైన ప్రదక్షిణంబులు సమాచరితంబులు, దీననుండి యే
మౌనో యెఱుంగ"నంచు నిటు లాడుటయున్ ద్విజు లబ్రమంది భూ
జానిని "బాగుబా" గనుచుఁ జాలనుతించిరి సంతసంబునన్, ౨౯౦
తే॥ అంత భూకాంతుఁ డవ్వారి కందఱికిని మ్రొక్కి వీడ్కొని యింటికిం బోయెఁగాన
నెవఁడుకలగొను నాదేవి కిప్పటికిని వాఁడు కోరినకోర్కులు వడయఁగలుగు, ౨౯౧
వ॥ నాఁటఁగోలె నప్పౌరులందఱును నటికొందఱును భక్తిపురస్సరులగుచు మోక్షాపేక్ష నద్దేవతను వలగొని తత్ప్రభావంబున వాంఛితంబగు పరమసిద్ధిం బడయఁగలిగిరి. కావున జనంబులకు సర్వకామప్రదయగుచు నాక్షేత్రంబున సుస్థిరయగు దేవిని సమ్యక్ప్రయత్నంబున సమాశ్రయించునది" యనిచెప్పిసూతుండు మఱియు నిట్లనియె. ౨౯౨

—♦ ఆనర్తకేశ్వర శూద్రకేశ్వర మాహాత్మ్యము ♦—

కం॥ సునిర్మితమై యటనొక చెఱువుండెడు, దానిప్రక్క సిద్ధుఁడొకండన్
బరఁగడుఁ గాపాలికవ్రతధరుఁడై యాన్ గీటక దండయుతేచ్ఛన్ ౨౯౩

వ॥ ఆనర్తభూపతి సహాయుండను వాఁడు కాలకర్మవశంబున శత్రువంచితుండై యరణ్యంబునం బడి పోవుచుండుటయుఁ గాపాలికుం డవ్వీరవంశసంభవు కపాలంబు గ్రహించి దేవతాలయంబగు తటాకతోయంబునం బూరించి రాత్రులందు నిజకర్మంబు నిర్వర్తించుకొనుచుండ నంత నొక్కనాఁడు ౨౯౪

ఆ॥ సిద్ధసేనుఁడనఁగఁ జెలఁగుచుండిన చేరి యక్కుబేరు సాటియైనవాఁడు
చేరమునకుఁ జనుచు భృత్యయూథంబుగా విడిసెఁ దత్సమీపవిపులయందు. ౨౯౫

ఆ॥ త్రావనీరులేని తత్స్థలంబున రాత్రి గడపి యెటులొ పొద్దుపొడుచు వేళ
కాఁపుభృత్యునొకని లేపక పయనమై చనె మఱొక్కకడకు సార్థమకట! ౨౯౬

చం॥ పదపడి కొంతసేపటికి భానుకరంబుల వీఁపు చుఱ్ఱనన్
బదఱుచు మేలుకాంచి యిరుపార్శ్వములం గని సార్థ మెచ్చటన్
మెదలమి కింతయున్ వగచి "మీఁదటికార్య మిఁకెట్లొకో" యటం
చొదవెడి క్షుత్తృషాభరము నూనఁగఁ జాలక యుండుచున్నెడన్ ౨౯౭

చ॥ ఇనుఁ డపరాద్రిఁ జేరుటయు నించుక తెల్వినిబొంది యాతఁ డ
మ్మనుజవిహీనమైన మరుమార్గమునం బడి కొట్టుకొంచు "నెటుల్
చనుదును? నాకిఁకేమిగతి? చచ్చుట సత్యము యీదినంబునం"
దని యిటు చింతసేయ వినవచ్చెఁ గలధ్వని యొక్కడచ్చటన్, ౨౯౮

చం॥ కడుమధురంబుగాఁ గనగు గానరవం బొకఁ డాలకించి న
ల్గడలను దృష్టిపెట్టుటయు లాస్యమొనర్చు పిశాచబృంద మ
య్యెడఁ గనవచ్చె నొక్కఁ డట నీశుఁడుగా, నపు డేగుదెంచి య
య్యెడదయఁడు శూద్రభృత్యు న్స్తవనోక్తుల సంతసపెట్టి యిట్లనున్. ౨౯౯

ఆ॥ "అతిథి! నాకు శ్రేయమబ్బెడితెఱఁగున భోజనంబొనర్చి పోఁగదయ్య!
వలసినంత మధురవారి యిచ్చుచునుంటిఁ ద్రావుమయ్య నీదుదప్పిదీఱ" ౩౦౦

వ॥ అనియిట్లు సత్కరించుటయుఁ దచ్చతుర్థుండు భయంబుదక్కి ప్రేతరాజోక్తుల విశ్వసించుచు భుజియించె. ప్రేతలందఱుం బెద్దపిన్నవరుసను భోంచేసిరి. పార్థివోచితంబులగు విలాసంబుల నప్పిశాచంబు లిట్లు రాత్రియంతయును గడపి యరుణోదయంబునం దదృశ్యంబులగుటయు నంతఁడు. ౩౦౧

కం॥ "ఏమిటిది స్వప్నమా? మఱి నామది నేర్పడినయట్టి నవ్యభ్రమమా?
ఏమేమి యింద్రజాలమ? ఈమాడ్కి నదృశ్యమౌట కేమికతంబో? ౩౦౨

కం॥ ఆఁకలిదప్పికలం గర మాకులమతినైననాకు నాప్యాయనముల్
వేకాలించినకతమున నీకార్యక్రమము సత్యమే యగునో యిఁకన్?" ౩౦౩

కం॥ అని యిట్లు చింతసేయుచు నినమండల మధ్యమధ్య మొనయుడుఁ దాపం
బునఁ జొక్కి యొక్క నూత్నవనిజాధస్థలమునందు వసమానుండై ౩౦౪

కం॥ తూత్తున దృష్ణయు మిక్కిలి యొత్తుడుగలుగంగఁ జేయు నుసురుసురనుకొం
చెత్తెఱఁగునన్ రాతిరి చొత్తెం చెడిదనక నతఁడు శోకించుటయున్ ౩౦౫

తే॥ సపరివారంబుగం బిశాచపతి వచ్చి తిరిగి దర్శనమిచ్చి యాతిథ్యమొసఁగ,
గతభయభ్రాంతులను శూద్రభృత్యవరుఁడు తేత్రుపులురాను గంధపూర్తిగను మొసఁగ,

కం॥ ఈ తెఱఁగున దినదినమును రాతిరి చనుదెంచి ప్రేతరాజు తనకు న
న్నాతిథ్య మొసఁగుచుండయుఁ బ్రీతుండై యొకపు డతఁడు ప్రియవచనముల్ ౩౦౬

కం॥ "పగలెల్ల నేమియుండదు, తగువిభవంబెల్లఁగలిగి తనరెదు రాత్రిన్,
సుగుణ! ఇదియేమిచిత్రి, మెఱుఁగఁజెప్పు మగోప్యముగ వమసకది నాకున్" ౩౦౭

ఉ॥ నావుడు "హాటకేశ్వరమునం గల దొక్కటి క్షేత్రరాజ, మ
త్తావున గంగయున్ యమునఁ దారు సుసంగమమాచరించుఁ, ద
త్పావనభూమిసన్నిధిఁ దపస్వి మహావ్రతధారి యుండు, నా
కోవిదుఁ డగ్రశౌచవిధికోసము నాతలపుర్రె నెట్టులో ౩౦౮

ఆ॥ సంగ్రహించి రేలు శయనంబునం జేర్చ నేరపడియె నాకు నివ్విభూతి,
దానిఁ బొడుముచేసి తద్వారిఁ గలిపిన నా పిశాచతకును వంత మొదవు"॥ ౩౧౦

కం॥ అనియిటు పిశాచరాజై మనురాజు వచించుటయును "మంచిదిపద" మం
చని యటకుఁజని కపాలముఁగొని చూర్ణముచేసి నైష్ఠికునియనుమతమై॥ ౩౧౧

కం॥ గంగాయమునాసంగమునం గలుపుడు నుహయభూమినాథుఁడు వేసిద
వ్యాంగుఁడయి శూద్రగనఁగొని మంగళమని దివికిఁజనె విమానముపైనన్॥ ౩౧౨

వ॥ శూద్రుండును దత్తీర్థమహిమ నెఱింగి తత్పార్శ్వంబున లింగంబుం బ్రతిష్ఠిం
పించె. గంగాయమునాసంగమంబున మునింగి యాశూద్రకేశ్వర లింగంబును సమర్చించిన
సర్వపాపవినిర్ముక్తుండై జనంబు సుగతింబడసెడి నని చెప్ప సూతుండు వెండియునిట్లనియె॥

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరిస్వాములవారు.

2 శ్రీ శ్రీ రాజా గద్వాలసంస్థానాధీశ్వర సీతారామ భూపాల బల్వంత్ బహద్దరువారు, గద్వాలసంస్థానము.

3 రామసింగుగారు, నెల్లుట్ల షాపురపుసంస్థానముమేనేజరు, నల్లజర్ల

పోషకులు

1 జాలూరి వెంకటరత్నంగారు, వకీలు, గుంటూరు.

2 నెల్లుట్ల నరసింహారావుగారు, జనగాం.

3 ఎనమండ్ర లక్ష్మీనరసింహముగారు, మర్చంటు, బెజవాడ.

4 లింగాల వెంకటరెడ్డి దేశముఖుగారు కుందవరము.

5 మెంతె రంగరాజుగారు-విస్సన్నపేట కుండేపల్లి యెస్టేటుజమీందారు.

6 జాగర్లమూడి కుప్పుస్వామి నాయుడుగారు, కారంచేడు.

7 అల్లాడి లక్ష్మణరావుగారు, కరణం, జంగపల్లి.

8 గూడూరి వీరసాంబశివరావు షర్దేశపాండ్యాగారు, మానుకొండూరు.

9 కంటమూరి లక్ష్మీప్రసాదరావు బహద్దూరు జమీందారుగారు, ఊర్లాం.

10 శీతల్ సింగుగారు, మర్చెంటు, నాగవరం.

సహాయులు.

1 పట్వారి నారాయణరావుగారు, క్షీరసాగరము.

2 జంగంకోట రాజారావుగారు, గుంటూరు.

3 కొండూరు నారాయణరావుగారు మర్చంటు, ఏలూరు.

4 ముంటుకుట్ల నరసింహావధాని గారు. దేవామృతరసం ప్రొప్రయిటరు-కాకినాడ

5 వావిళ్ల వెంకటేశ్వర శాస్త్రిగారు, చెన్నపట్టణం.

6 రాపిప్రోలు రాఘవదీక్షితులుగారు, పోలీసుసబ్ యినస్పెక్టరు, కార్వేటినగరము

7 నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లుట్ల.

8 వెలమకన్ని శోభనాద్రిరావుగారు, అద్దూరు సివారు.

9 పిల్లవత్తి సోమయాజులుగారు, తహసీలుదారు, ఒంగోలు.

10 కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట.

11 మొదటి కేశవరావు దేశముఖుగారు, పల్లపల్లి.

12 శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి.

13 తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల.

14 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోజెరంపాడు.

15 నారాయణరావు గారు, నాతాయపల్లె.

16 రాయవరపు గజపతిరాజుగారు, మూలపేట.

17 వడ్డిభట్ల వీరయ్యగారు, ప్లీడరు, బెజవాడ.

18 నందకోటి వేణుగోపాలరావుగారు, పోలీసు సబ్ఇనస్పెక్టరు, గుంటూరు.

19 నెల్లుట్ల నరసింహారావుగారు, మదూరు

20 రంగరాజు గోపాలకిషన్ రావు దేశముఖుగారు. షాపురం

21 నాగపరాజు వెంకటలక్ష్మీనరసింహారావు దేశముఖుగారు. తమ్మవరం

అభినవసరస్వతి

పత్రికాధిపతి :— జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఈ నెలయొక మాసపత్రిక, ఇందు ప్రాచీన నవీనాంధ్రప్రబంధములును చారిత్రికవృత్తాంతములును విమర్శనములును విద్యావిషయిక మతవిషయిక వ్యాసములును ప్రకటింపఁబడును. ప్రాజ్ఞసమ్మతములగు తాత్కాలిక వ్యాసములవలనఁగలుగు నానందముగాక చందాదారులకు గొన్ని గ్రంథములుకూడ నలభడును. చందా సం॥ 1కి రు 3-0-0

ఈ కార్యస్థానమున నెలవు దొరకు పుస్తకములు.

1	అళ్గయాచార్యవిజయము ...	0	4	0
2	కరిణీకోద్ధారిణి [పూ॥ వీరభద్రకవి] ...	0	4	0
3	వాసంతికాపరిణయ నాటకము ...	0	4	0
4	కంసవధ నాటకము ...	0	8	0
5	చమత్కారమంజరి [సింహాద్రి వెంకటాచార్యులు]	0	4	0
6	విరూపాక్షపీఠగురుపరంపర ...	0	2	0
7	నీతిగీతులు [సుమతిశతకమునకు సంస్కృతము]	0	2	0
8	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము	[illegible]	2	0
9	విగ్రహారాధనఖండనఖండనము ...	[illegible]	4	0
10	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము [పత్రికాధిపతి]	[illegible]	[illegible]	0
11	సంగదోషము ...	0	2	0
12	గురిగింజ	0	1	0
13	పులిందావివాహము [పత్రికాధిపతి]	0	4	0
	కుములనీ శతకము ...	0	1	0
15	శివానందలహరి [... రామకృష్ణ...]	0	4	0
16	లక్ష్మీవిలాసము [రాయ... వెంకటపతి]	0	4	0
17	నర్సారావుపేట శతావధానము [తిరుపతి వెంకటేశ్వరులు]	0	8	0
18	పశ్యాం పుశ్యాం "	0	2	0
19	పక్షశబ్దవిచారము "	0	2	0
20	పురశ్చరణము "	0	2	0
21	శంతనురాజచరిత్ర ...	0	14	0
23	రజస్వలావివాహఖండనము ...	0	8	0
28	వర్ణవ్యవస్థ ...	0	4	0
24	స్వర్ణకారవ్యవహారికము ...	1	8	0
25	శుద్ధాంధ్రహరిశ్చంద్రచరిత్రము ...	0	10	0
26	తిరుపతి వెంకటేశ్వరతత్త్వము ...	0	1	0
27	నూతనసంహిత-ఆంధ్రము ...	2	0	0
28	స్కాందమహాపురాణాంతర్గత నాగరఖండము - ప్రథమ ద్వితీయాశ్వాసములు	1	0	0

అభినవసరస్వతీ కార్యస్థానము,
జానపాడు, పిడుగురాళ్ల పోస్టు.